Regd: No H 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు: 7 నయా పైసలు

అసంఖ్యాకమైన నమూనాలలో
ఇండియన్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, హాలెండ్
KNITTING WOOL
అల్లిక వూలు
వివిధ షేడ్‌లలోను, రకాలలోను ఇప్పుడే వచ్చినది
బుల్‌చంద్ అండ్ కో
"సిల్కు ప్యాలెస్", ఆబిద్‌రోడ్, ఫోన్: 4233
(Khan & Sons)

ఆంధ్రజనత

200785

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం



సంపుటి 4 హైదరాబాద్, ఆదివారం 21-12-1958 సంచిక 169

ఆంధ్ర ప్రదేశ్ అంతటా ఆహార ధాన్యం ధరల తగ్గుదల

కళా వెంకట్రావుగారి ఆంధ్రాభిమానం

ఇంగ్లీషులో మాట్లాడ కూడదని శపథం

హైదరాబాద్, డిసెంబరు 20

శాసన సభలో ఇంగ్లీషులో మాట్లాడకూడదని శపథం పట్టినానని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు గారు నేడు రాష్ట్ర ఎగువ సభలో ప్రకటించారు.

ఇంగ్లీషులో నేయబడిన ప్రశ్నలకు మంత్రులు ఇంగ్లీషులోనే సమాధానాలను చిత్రగింపాలని ఒక సభ్యుడు సూచించగా, శ్రీ వెంకటరావు తన శపథం విషయమై ఇంగ్లీషులో వెల్లడించారు.

"ఇప్పుడే కాదు, 1957 లో నేను మద్రాసులో శాసన సభ్యుడనైనప్పుడు శాసన సభలో నేనే ప్రప్రథమంగా తెలుగులో మాట్లాడాను" అన్నారు శ్రీ వెంకటరావుగారు.

"అయితే, మీరు ఇప్పుడు ఇంగ్లీషు మాట్లాడుతున్నారని" ఒక సభ్యుడు ఆయనకు జ్ఞాపకం చేయగా, ఈ విషయంలో తన వైఖరిని స్పష్టం చేయటానికి మాత్రమే ఇంగ్లీషులో మాట్లాడుతున్నానని శ్రీ వెంకటరావుగారు అన్నారు. ఆయన ఇంకా ఇలా వివరించారు:

"నేను ఇక ఎన్నడూ ఇంగ్లీషులో మాట్లాడనని కాదు. మామూలుగా అన్ని సందర్భాలలోను తెలుగులోనే మాట్లాడాలని నేను నిశ్చయించుకొన్నాను. కాని అవసరమైతే, విషయాలను స్పష్టం చేయటానికి ఏ భాషలోనైనా మాట్లాడటానికి నాకేమీ అభ్యంతరం లేదు."

రాష్ట్ర అసెంబ్లీలో శ్రీ తిమ్మారెడ్డి వెల్లడి

—:o—o:—

తిండిగింజలపై పూర్తి కంట్రోలు విధానం అవాంఛనీయమని హెచ్చరిక

హైదరాబాద్, డిసెంబర్ 20

ఆహార ధాన్యాలపై పూర్తి కంట్రోళ్ళను విధించటం పొరపాటని రుజువైనదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అదే పొరపాటును చేయబోదనీ వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు.

రాష్ట్ర ఆహార పరిస్థితి పై చర్చకు సమాధానమిచ్చిన సందర్భంగా ఆయన పై విషయాన్ని ప్రకటించారు. ఆహార ధాన్యాల సేకరణ, పంపిణీలను పూర్తిగా కంట్రోల్ చేయటం వల్ల ఆయన వ్యతిరేకత ప్రకటించారు.

గత కొద్ది వారాలుగా ఆహార ధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టినవనీ, ముందు ముందు ధరలు ఇంకా తగ్గే సూచనలున్నాయనీ ఆయన అన్నారు. ఇందుకు ఉదాహరణగా గత నెల కేరళ ప్రభుత్వానికి రెండుమణుగుల బియ్యం బస్తా 41 రూపాయలకు అమ్మబడినదనీ, ఈ నెల అదేరాష్ట్రానికి 37 రూపాయల 8 అణాల ధరకు బియ్యం అమ్మకం జరుగుతున్నదనీ ఆయన పేర్కొన్నారు.

స్వర్గీయ ప్రకాశం మంత్రి వర్గం కాలంలో ప్రారంభించబడిన ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కావటంతో ఆహారోత్పత్తి పెరిగి తరగదని ఆయనఅన్నారు రాష్ట్రంలోని 16 ఇరిగేషన్ ప్రాజెక్టులలో కొన్ని పూర్తి కావటం, మరి కొన్ని దాదాపు పూర్తి కావటం జరిగినదని అయన ఈ సందర్భంగా తెలియజేశారు.

వ్యవసాయ దార్లకు ప్రభుత్వ సహాయం అవసరమనీ, ఈ వృత్తి తప్పించి అన్యథా శరణం లేని కారణానవారు వ్యవసాయాన్ని వదులుకొనటం లేదని ఆయన అన్నారు.

ఉపయోగం ఉన్న పక్షంలో ఆహార సంఘాల స్థాపన తనకు అభ్యంతరం లేదని ఆయన అన్నారు. కొనుగోలు దారుపై భారమైన ధరలు పడకుండా, ఉత్పత్తి దారుకు సరసమైన విలువ ముట్టడం అవసరమని ఆయన అన్నారు.

నగరంలో ధరలు

ఇతర రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రంలో ధరలు చాలా తక్కువగా ఉన్నాయనీ, అయితే నగరంలోమాత్రం ధరలు హెచ్చుగా ఉన్నట్టు అంగీకరించక తప్పదనీ, నగరంలో ధాన్యం సరఫరా కోసం ప్రజలు సహకార సంఘాలను నిర్వహించ దలచుకొంటే ప్రభుత్వం శాయశక్తులా సాయపడగలదనీ ఆయన అన్నారు.

ధరలు పెరిగిపోయినప్పుడు మాత్రమే అందోళన చేయడం జరుగుతున్నదనీ, ధరలు పడిపోయినప్పుడు ఉత్పత్తిదార పరిస్థితిపట్ల సానుభూతి చూపటంకూడా అవసరమనీ ఆయన అన్నారు.

వ్యవసాయ పరిశ్రమలో, ఎరువులు, విత్తనాలకోసం పెట్టుబడి అవసరమే

(మిగతా 4వ పేజీలో)

రాష్ట్ర శాసన సభ నిరవధికంగా వాయిదా

హైదరాబాద్, డిసెంబర్ 20

రాష్ట్ర శాసన సభల ప్రస్తుత సమావేశాలు నేటితో ముగిసి, తదే నిర్ణయం లేకుండా వాయిదా పడినవి.

అసెంబ్లీ 23 రోజులు, ఎగువసభ 18 రోజులు సమావేశ మైనవి.

నేడు అసెంబ్లీలో అత్యవసర వస్తువుల కంట్రోలు, సరఫరా (తాత్కాలిక అధికారాలు) బిల్లు ఆమోదించబడినది. ఇరిగేషన్ పన్ను విధింపు సవరణ బిల్లు సెలెక్టు కమిటీకి నివేదించటానికి కూడా అసెంబ్లీ ఆమోదించినది. అత్యవసరవస్తువుల బిల్లును ఇరిగేషన్ మంత్రి శ్రీ కె.వి. నరసింగరావుగారు ప్రతిపాదించారు. ఇప్పుడు ఆంధ్ర ప్రాంతంలో ఉన్న నిబంధనలను తెలంగాణ ప్రాంతానికి కూడా విస్తరింపజేయటానికి బిల్లుఉద్దేశించబడినదని ఆయన అన్నారు. చర్చ లేకుండానే బిల్లు ఆమోదించబడినది.

ఆ తర్వాత ఇరిగేషన్ పన్ను విధింపు బిల్లును సెలెక్ట్ కమిటీకి నివేదించటానికి సభ ఆమోదించినది. దీనిని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రతిపాదించారు. ఈ బిల్లుపై కూడా చర్చ జరగలేదు. అంతా ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య, సోషలిస్టు పక్షం నాయకుడు శ్రీ పి. నరసింగరావుగార్లు బిల్లుపై మాట్లాడారు.

కలకత్తా, డిసెంబర్ 20

అస్సాంలో నిర్మించదలచిన నూనె శుద్ధి కర్మాగారానికి స్థలం ఇంకా నిర్ణయింపబడలేదని అస్సాం ముఖ్య మంత్రి శ్రీ బిమల్ ప్రసాద్ చాలిహా నేడు ఉదయం డమ్ డమ్ విమానాశ్రయంలో విలేఖరులకు తెలియజేశారు.



న్యూఢిల్లీలోని సరోజినీనాయుడు మెమోరియల్ ట్రస్ట్ భవనం ప్రారంభోత్సవ చిహ్నంగా ప్రధాని శ్రీ నెహూ్రా ఈ నెల 15 వ తేదీన శ్రీమతి సరోజినీ నాయుడు చిత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం.

కేంద్రమంత్రివర్గంలో విభేదాలు లేవు

కొన్ని పత్రికలు వదంతులను ప్రచారం చేస్తున్నట్టు ప్రధాని నెహూ్రా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 20

కేంద్ర మంత్రి వర్గంలో ప్రధాని శ్రీ నెహూ్రా నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఖండించారు.

ముఖ్యమైన కొన్ని సమస్యలపై కేంద్ర మంత్రి మండలిలో మంత్రులమధ్య తీవ్రమైన భేదాభిప్రాయాలు ఏర్పడినట్టు ప్రబలిన వదంతులు కొన్ని పత్రికలు ప్రచారం చేస్తున్న కటు కథలు మాత్రమేనని శ్రీ నెహూ్రా అన్నట్టు తెలుస్తున్నది.

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల ముంపు సందర్భంగా జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో శ్రీ నెహూ్రా ఈ వదంతులను ఖండించారు.

మంత్రి మండలిలో చీలికల విషయం నిజంకాదనీ, కనీసం మంత్రులలో భేదాభిప్రాయాలు వచ్చినట్టు కూడా తాను ఇంతవరకు వినలేదని శ్రీ నెహూ్రా అన్నారు.

కంట్రోల్ వస్తువుల సరఫరా

"టాకా"ల ద్వారా జరగాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 20

తెలంగాణాలోని తాలూకా వ్యవసాయ సంఘాలు(టాకాలు), మార్కెటింగ్ సొసైటీల ప్రతినిధుల సమావేశం ఒకటి నేడు హైదరాబాద్ సెంట్రల్ కో-ఆపరేటివ్ యూనియన్ ఆవరణలో జరిగినది. దాదాపు 40 మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షుడు శ్రీ మాధవరావు అన్వారీ అధ్యక్షత వహించారు.

తెలంగాణాలోని "టాకా" లను ఆంధ్ర ప్రాంతంలోని మార్కెటింగ్ సొసైటీలతో సమానమైనవిగా పరిగణించాలని, "టాకా"లకు మార్కెటింగ్ సొసైటీలకు గల సౌకర్యాలను, సదుపాయాలను కల్పించాలని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయ పడ్డారు. సిమెంట్, ఉక్కు, మున్నగు కంట్రోలు వస్తువుల సరఫరా 'టాకా'ల ద్వారా జరిపించబడాలని కూడా వారు కోరారు. "టాకా"లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం విషయమై ప్రభుత్వంతో సంప్రదించటానికి హైదరాబాద్ సెంట్రల్ కో-ఆపరేటివ్ యూనియన్‌కు అధికారం ఇవ్వబడినది.

జిల్లాల కొరకటి చొప్పున మార్కెటింగ్ సొసైటీల ఫెడరేషన్లను ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు. ఈ ఫెడరేషన్లలో ఆ యా జిల్లాలోని "టాకా" లకు, మార్కెటింగ్ సొసైటీలకు సభ్యత్వం ఉంటుంది.

భూవసతి గరిష్ఠ పరిమితి

ఎగువసభలో ప్రశ్నలకు మంత్రి సమాధానం

హైదరాబాదు, డిసెంబర్ 20

ఆంధ్ర ప్రదేశ్ భూకమతాల బిల్లును రాష్ట్ర శాసనసభలో ప్రవేశ పెట్టడానికి అనుమతి ఇచ్చిన తర్వాత ప్లానింగ్ కమిషన్ బాగానిపుణః పరిశీలించాలని కోరనుధా అని నేడు ఎగువ సభలో కమ్యూనిస్టు పక్ష ఉపనాయకుడు శ్రీ వి. వెంకయ్య ప్రశ్నించారు.

దీనికి సమాధానమిస్తూ, భూవసతి గరిష్ఠ పరిమితి, భూసంస్కరణలకు సంబంధించిన ఇతర విషయాల గురించి ప్లానింగ్ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొన్ని చర్చలు జరిగినవని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు అన్నారు. అయితే, అవి రహస్యంగా ఉంచవలసిన విషయాలని, వాటిని వెల్లడించటానికి వీలులేదని శ్రీ వెంకటరావుగారు అన్నారు.

కేంద్ర ప్రభుత్వ విషయాలపై అసెంబ్లీలో ప్రశ్నలు

అనుమతించ తగినవేనని స్పీకర్ రూలింగ్

హైదరాబాద్, డిసెంబర్ 20

కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయాలపై సభ్యులు వేసిన ప్రశ్నలకు తాను అనుమతించ వచ్చునని స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడు అసెంబ్లీలో రూలింగ్ ఇచ్చారు.

కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయాలపై ప్రశ్నలను అనుమతించేటప్పుడు స్పీకర్‌ను సంప్రతించి ఉండవలసినదని ఒక కేంద్ర ప్రభుత్వాధికారి పంపిన సమాధానాన్ని పురస్కరించుకొని గత వారం రాష్ట్ర అసెంబ్లీలో ఈ ప్రస్తావన వచ్చినది. విశాఖ పట్టణం పోర్టులో డ్రైడాక్ నిర్మాణానికి సంబంధించి కొద్దిరోజుల క్రితం ఒక సభ్యుడు ప్రశ్న వేశారు. ఇది కేంద్ర ప్రభుత్వ విషయమనీ, కేంద్ర మంత్రిత్వశాఖ అధికారి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. గత వారం అసెంబ్లీలో ఈ విషయం ప్రకటించబడినప్పుడు, ప్రతిపక్ష నాయకుడు ఈ విషయమై అభ్యంతరం చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయాలు రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయబడినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం కూడా తనకు సంబంధించిన విషయాలను కేంద్రానికి వెల్లడించనక్కర లేదని శ్రీ సుందరయ్య అన్నారు.

అసెంబ్లీలో ప్రశ్నలకు సంబంధించిన నిబంధనల ప్రకారం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయాలపై ప్రశ్నలు అనుమతి యోగ్యమైనవేనని, మరొక నిబంధన ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్న విషయాలపై కూడా ప్రశ్నలు వేయటం సమం

(మిగతా 4వ పేజీలో)

ఆచార్య వినోబా భావేతో ఇందులాల్ యాజ్ఞిక్ సంభాషణలు

అహమ్మదాబాద్, డిసెంబర్ 20

పార్లమెంట్ సభ్యుడు మహాగుజరాత్ జనతా పరిషత్తు అధ్యక్షుడు అయిన శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ నేడు ఉదయం నగరంలో ప్రవేశించిన ఆచార్య వినోబా భావేను కలుసుకొని, ఆయనతో అర్ధగంట సేపు సంభాషణలు జరిపారు.

స్మారక చిహ్నాల సత్యాగ్రహ కమిటీ కన్వీనర్ శ్రీ వై. జయంతి పటేల్ ఇంతకుముందే శ్రీ భావేతో సంభాషణలు జరిపారు.

హైదరాబాద్, డిసెంబర్ 20

ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ అంతరంగిక కార్యదర్శిగా శ్రీ పి. కేలూ నాయర్ నియమింపబడ్డారు.

ఆహారధాన్యాల టోకు వ్యాపారం :

ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించటం అవివేకం

ప్లానింగ్ చర్చాగోష్ఠిలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 20

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించాలన్న జాతీయాభివృద్ధి మండలి నిర్ణయాన్ని విమర్శించటం మూఢులకు, స్వార్థ పరులకు మాత్రమే తగునని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ అన్నారు.

జాతీయాభివృద్ధి మండలి నిర్ణయం, ప్రైవేట్ వాణిజ్యంలోని లోపాలను ఎత్తి చూపించినదనీ, మండలి నిర్ణయంలో "సోషలిజం" ప్రమేయమేదీ లేదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

అఖిల భారత ప్లానింగ్ ఫోరమ్స్ ద్వితీయ సమ్మేళనానికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో శ్రీ నెహ్రూ పై విధంగా అన్నారు.

ఆహారధాన్యాల వ్యాపారంవంటి విషయాలలో నూటికి నూరుపాళ్ళు పెట్టుబడిదారీ దేశమైనప్పటికీ ఇదేవని చేస్తుందని ఆయన అన్నారు. "సోషలిజం ఎప్పుడు ఎలాఉన్నా, ఆహారం ధరలు, సంపదేనంటి ముఖ్యమైన విషయంలో మండలి నిర్ణయం తప్పనిసరిఅయినది. స్వార్థంతో కళ్ళు కనిపించని కొందరు తప్ప, బీసమెత్తు తెలివిగలిగిన ఎవరైనా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించగలిగితే అది నాకు ఆశ్చర్య కరంగా కనిపిస్తుంది" అని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రణాళికల ద్వారా అభివృద్ధి సాధించటానికి పూను

(మిగతా 4వ పేజీలో)

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రథమ ప్రచురణ

గవర్నర్ సచార్ చే ఆవిష్కరణ

హైదరాబాద్, డిసెంబర్ 20

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురించిన మొదటి గ్రంథాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ ధీమ్‌సేన్ సచార్ నేడు ఇక్కడ ఆవిష్కరించారు.

ఆవిష్కరణోత్సవానికి కేంద్రఆదాయ వ్యయశాఖల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షతవహించారు. నేడు ఆవిష్కరించబడిన గ్రంథంలో ప్రముఖ ఉర్దూ రచయితల రచనలు ఉన్నాయి. రచనలలో ఎక్కువభాగం ఆంధ్రప్రదేశ్‌లోని ఉర్దూ కవులు రచించినవి, ఇతర దక్షిణ రాష్ట్రాలకు చెందిన ఉర్దూ కవుల రచనలుకూడా ఈ సంపుటిలో చేర్చబడినవి.

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ మొదటి ప్రచురణ ఉర్దూగ్రంథమైనందుకు గవర్నర్ శ్రీ సచార్ హర్షం ప్రకటించారు. దక్కన్ ప్రాంతీయుల విశాల దృక్పథానికి ఇది ఉదాహరణమని ఆయన అన్నారు. భాష సులభగ్రాహ్యంగా ఉండేటట్టు ఉర్దూ రచయితలు శ్రద్ధ వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అకాడమీ ప్రచురించిన గ్రంథం వల్ల దక్షిణాది ఉర్దూ రచయితల సాహిత్య ప్రతిభ ఉత్తరాది వారికి తెలియగలదని శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అన్నారు.

కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు వందన సమర్పణ చేశారు.

జంటనగరాలలో రేపటినుంచి రిక్షా డ్రైవర్ల సమ్మె

లైసెన్సుల నివ్వటంలో కొత్త నిర్బంధాల విధింపుకు ఆక్షేపణ

హైదరాబాద్, డిసెంబర్ 20

లైసెన్సులను ఇవ్వటంలో కొన్ని కొత్త నిర్బంధాలను విధించినందుకు ఆక్షేపణగా జంటనగరాల రిక్షా డ్రైవర్లు ఈ నెల 22 వ తేదీ నుంచి సమ్మె చేయటానికి నిశ్చయించారు.

రిక్షాడ్రైవర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారినికలుసుకొన్నారు. ప్రతిక్షాకు సంబంధించిన వెనుకటి వివరాలను అధికారులుకోరుతున్నారనీ, వెనుకటి వివరాలను పరిశీలించిగాని అధికారులు కొత్త లైసెన్సులను ఇవ్వటంలేదనీ, ఈకొత్త పద్ధతిని తొలగించాలనీ ముఖ్యమంత్రికి ప్రతినిధివర్గం విజ్ఞప్తి చేసినది.

ప్రతినిధి వర్గం కోర్కెలను సానుభూతితో పరిశీలించగలనని ముఖ్యమంత్రి వాగ్దానం చేసినట్టు తెలుస్తున్నది.

నెల్లూరులో దొంగ నాణేల తయారీ

ఇద్దరి అరెస్టు

నెల్లూరు, డిసెంబర్ 20

దొంగనాణేలను తయారు చేశారన్న అనుమానంపై పోలీసులు నిన్న ఇద్దరిని అరెస్టు చేశారు.

49 దొంగ రూపాయి నాణేలు, ఇవి తయారు చేసటానికి ఉపయోగించిన పరికరాలనుపోలీసులుస్వాధీనంచేసుకున్నారు

సమస్త చేనేత, మిల్లు వస్త్రాలకు మావద్దకు విచ్చేయండి
విజై సేల్సు ఎంపోరియం
కపూర్ చంద్ బిల్డింగ్, మొదటి అంతస్తు, సుల్తాన్ బజార్, హైదరాబాద్
ఫోన్: 5427

అమ్ముటకు సిద్ధము: నేడే కొనండి
ఆంధ్రప్రదేశ్ డైరి 1959

1. లాయర్స్	రు. 5-00	5. జెం	రు. 1-00
2. ప్రిమియర్	రు. 2-25	6. స్మాల్	రు. 0-75
3. మిడియం	రు. 1-40	7. లిటిల్	రు. 0-65
4. పాకెట్	రు. 1-20	8. ఎంగేజుమెంటు ప్యాడు	రు. 1-12

15 రోజులు జనవరి 1960వి రూడా చేర్చనైనది.

అన్ని పుస్తకాల షాపులలో, స్టేషనరీ డిపోలలో దొరుకును
శ్రీరామా బుక్ డిపో
సికింద్రాబాద్

విశ్వావసు నామ సంవత్సరం

ఆదివారం, డిసెంబర్ 21,1958
మాఘ శుద్ధ ఏకాదశి
ఏకాదశి రా॥ 2-7
అశ్విని మ॥ 4-46
వర్జ్యం ప॥ 12-20 మొ॥ 2-6కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం: 4308
మేనేజ్‌మెంట్: 4050

ఆదివారం, డిసెంబర్ 21, 1958

ప్రభుత్వ ముద్రణాలయం

ప్రభుత్వ ముద్రణాలయం పని చేస్తున్న తీరు తెన్నులను గురించి అవసరమైతే విచారణ జరపటానికి ఒక ఆఫీసర్‌ను నియమించగలమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారు అసెంబ్లీలో ప్రకటించారు. శ్రీ సంజీవరెడ్డి తన ప్రకటనలో "అవసరమైతే" అన్న పదాన్ని వాడకుండా ఉంటే ఎంతో బాగుండేది. ఎందు చేతనంటే, ప్రభుత్వ ముద్రణాలయం గురించి విచారణ జరప వలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రభుత్వ ముద్రణాలయ నిర్వహణవిధానం చాలా లోపభూయిష్టంగా ఉన్నదని దానితో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరు చాలా కాలంగా మొరపెట్టు కొంటూనే ఉన్నారు. ముద్రణాలయం చాలాపాతదని, దానికి వప్పచెప్పిన పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నవని శ్రీ సంజీవరెడ్డిగారే ఒప్పుకున్నారు. నిజానికి, ప్రభుత్వం విడుదల చేయదలచిన ప్రచురణలను ప్రభుత్వ ముద్రణాలయం సకాలానికి అందజేయటం అన్నది చాలా అరుదు. సమాచార శాఖ తరఫున ప్రచురింప బడుతున్న మాస పత్రిక "ఆంధ్రప్రదేశ్" ఏ నెలది ఆ నెలలో వెలువడటం లేదన్న విషయం సర్వజన విదితం. పైగా, ముద్రణ కూడా చాలా లోపభూయిష్టంగా ఉంటున్నది; ఖరీదైన కాగితాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ, ఫొటో బ్లాకులు సరిగా పడటంలేదు. ఒక్క సమాచార శాఖేగాక, తక్కిన ప్రభుత్వ శాఖలు కూడా ప్రభుత్వ ముద్రణాలయంతో చాలా అసంతృప్తి చెందుతున్నట్టు తెలుస్తున్నది. ఇంతేగాక, ఇతర ముద్రణాలయాలకు "ప్రింటింగ్ వర్కులను" కేటాయించటంలో కుంభకోణం జరుగుతున్నట్టు కూడా అప్పుడప్పుడు ఫిర్యాదులు వినవస్తున్నవి.

ప్రభుత్వ ముద్రణాలయం పరిస్థితి ఇంత శోచనీయంగా ఉండటానికి నాలుగు కారణాలు కనిపిస్తున్నవి: (1) ముద్రణాలయం శిథిలావస్థలో ఉండటం; (2) ఆంధ్రప్రదేశ్ అవతరణానంతరం, ముఖ్యంగా పాఠ్య పుస్తకాల జాతీయ కరణ తర్వాత, పని విపరీతంగా పెరిగి పోవటం; (3) ప్రభుత్వ అవసరాలను తీర్చటానికి తగినంత సాధన సామగ్రి లేక పోవటం; (4) నిర్వహణ పద్ధతులు లోపభూయిష్టంగా ఉండటం, ప్రభుత్వ శాఖలకు, ముద్రణాలయానికి మధ్య సమన్వయం లేకపోవటం. ఈ విషయాలన్నిటి గురించి సమగ్ర విచారణ జరిపితేనేగాని, ముద్రణాలయంలో లోపాలు, లోటుబాట్లు ఏమిటో తెలుసుకొనటం కష్టం. అభివృద్ధి కార్యక్రమాలను గురించి పెద్ద పెట్టున ప్రచారం చేయవలసిన ఈ తరుణంలో ప్రభుత్వ ముద్రణాలయం ఇటువంటి స్థితిలో ఉండటం శ్రేయస్కరం కాదు.

వడ్డీ వ్యాపారంపై కంట్రోలు
అసెంబ్లీలో అనధికార తీర్మానంపై చర్చ

హైదరాబాద్, డిసెంబరు 19

భూకమతాల విషయంలో మాదిరిగానే ప్రజల వద్ద ఉన్న డబ్బు వివరాలు వెల్లడించబడేటట్టు చేయటానికి గాను ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ జారీ చేయాలని రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎల్. లక్ష్మణ్‌దాస్ నేడు ప్రభుత్వానికి సూచించారు.

రాష్ట్రంలో వడ్డీ వ్యాపారాన్ని కంట్రోల్ చేసి, క్రమ బద్ధం చేయాలని శ్రీ లక్ష్మణ్ దాసుగారు తాను ప్రవేశపెట్టిన ఒక అనధికార తీర్మానంపై ప్రసంగిస్తున్న సందర్భంలో ప్రభుత్వానికి పై సూచన చేశారు.

విపరీతమైన వడ్డీ రేట్లకు అప్పులు ఇచ్చి ప్రజలని,ముఖ్యంగా రైతాంగాన్ని వారు (వడ్డీ వ్యాపారస్తులు) దోచుకుతింటున్నారని ఆయన అన్నారు.

రైతులకు ఏటా అవసరమయే అప్పు దాదాపు 100 కోట్ల వరకు ఉన్నది. ప్రభుత్వంగాని, బ్యాంకులుగాని ఇందులో నూటికి ఐదు పంతులవరకు మాత్రమే అదుకొనటం జరుగుతున్నది. కనుక మిగతా దాని కోసం వారు వడ్డీ వ్యాపారస్తుల దగ్గరికి వెళుతున్నారని శ్రీ దాసుగారు అన్నారు.

ఈ అప్పుల ధర్మమా అని రైతులు పండించే పంటలో దాదాపు సహభాగం వడ్డీ రూపంలో అప్పులవాళ్ళకి పోతున్నది. ఆర్థిక దాస్యం నుంచి రైతాంగాన్ని విముక్తి చేయాలంటే ముందు వారిని వడ్డీ వ్యాపారస్తుల బారి నుంచి రక్షించాలి. నెలకు నూటికి 25 రూపాయల చొప్పున రైతుల వద్ద నుంచి వారు వడ్డీలు వసూలు చేస్తున్నారు. దారుణమైన ఈ దోపిడిని అరికట్టటానికి గాను ప్రభుత్వం వడ్డీ వ్యాపారాన్ని లైసెన్సు పద్ధతి ద్వారా కంట్రోల్ చేయటానికి పూనుకోవాలని ఆయన అన్నారు. ఈ తీర్మానం పై చర్చ పూర్తి కాలేదు. మరో అనధికార దినానికి వాయిదా వేయబడినది.

పోలీసు నిర్బంధంలో కంసాలి మరణం
అసెంబ్లీలో వాయిదా తీర్మానం త్రోసివేత

హైద్రాబాద్, డిసెంబర్ 19

పోలీసు నిర్బంధంలో ఉన్న ఒక కంసాలి మరణంపై ప్రవేశ పెట్టబడిన వాయిదా తీర్మానాన్ని అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఎ. కాళేశ్వర రావుగారు నేడు త్రోసివేశారు.

పై తీర్మానాన్ని శ్రీయుతులు ధర్మభిక్షం, కె. రామచంద్రారెడ్డిగార్లు ప్రవేశ పెట్టారు.

సత్తెయ్య అనే కంసాలి వద్ద దొంగిలింపబడిన బంగారు వస్తువులు ఉన్నవనే అనుమానం మీద పోలీసులు అతనిని డిసెంబర్ 10వ తేదీన హైద్రాబాద్‌లో అరెస్టుచేసి నల్లగొండ తీసుకు వెళ్లారని, అతను అక్కడ చనిపోయినాడని, ఆ శవాన్ని పోలీసు స్టేషన్‌లోనే ఉంచబడినదని, ఆ తరువాత, సివిల్ సర్జన్, పోలీస్ సూపరింటెండెంట్‌లు డిసెంబర్ 13వ తేదీన ఆ శవదహనానికి తగిన ఏర్పాట్లు చేశారని శ్రీ రామ చంద్రారెడ్డిగారు అన్నారు.

సత్తెయ్య మరణానికి సంబంధించిన కారణం తెలుసుకోవటానికి అతనిదగ్గర బంధువులు పోలీసు స్టేషన్‌కు వెళ్లగా వారికి ఆశవం అప్పగించబడినట్టు ఉన్న ఒక కాగితం మీద బలవంతంగా వారి సంతకాలు తీసుకోబడినాయని కూడా ఆయన అన్నారు.

పై విషయాన్ని గురించి దర్యాప్తు చేయాలని, నేరస్తులైన అధికారులను శిక్షించాలని శ్రీ రెడ్డిగారు ప్రభుత్వాన్ని కోరారు.

ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయని, ఏదైనా ప్రకటన చేయవలసిందని అధ్యక్షులు ముఖ్య మంత్రిని కోరారు.

దానిపైన ముఖ్య మంత్రి మాట్లాడుతూ, కంసాలి మరణించిన మాట వాస్తవమేనని, కాని అతని మరణానికి కారణం హృదయం ఆగిపోవటమని అన్నారు. ఆ విషయం మీద తమకు పోలీసు నివేదిక చేరినదని, దానిమీద వివరంగా విచారణ జరపవలసిందిగా సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్‌ను తాము ఆదేశించామని కూడా ఆయన వెల్లడించారు.

అనంతరం అధ్యక్షులు తీర్మానాన్ని త్రోసివేశారు.

వరద ప్రాంతాలలో గవర్నర్ పర్యటన

డిసెంబరు 13 వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ గారు అనకాపల్లి, ఎలమంచిలి తాలూకాలలో వరద దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించారు. జిల్లా కలెక్టరు, ఇతర అధికారులు వారి వెంట వున్నారు. గవర్నరుగారు 8 బహిరంగసభలలో ప్రసంగించారు. సుమారు 40 వేల మంది గ్రామస్తులను కలుసుకున్నారు. ఈ రెండు తాలూకాలలో చెరకు, వరి పంటలకు కలిగిన అపార నష్టాన్ని స్వయంగా తిలకించారు. ఎలమంచిలిలో 13 వ తేదీన జరిగిన స్వాగత సభలో విశాఖజిల్లా వరద బాధితుల సహాయార్థంరు.5,000లు విరాళం ప్రకటించారు. గోకివాడి గెడ్డకు పడిన గండ్లు చూడడానికి రెండెద్దుల బండ్లమీద గవర్నరు బుధం గ్రామం చేరవలసివచ్చింది. ఒకేసారి ఇక్కడ రెండుసార్లు వరదవచ్చింది. అక్కడ జరిగే సహాయ కార్యక్రమాలను ఆయన పరిశీలించారు.

అనకాపల్లిలో జరిగిన స్వాగత సభలో శ్రీ బిసెట్టి అప్పారావు, ఎం. ఎల్. ఎ., ఇంకా ఇతర అనేక సంఘాలు వారికి స్వాగతపత్రాలు సమర్పించారు. వ్యవసాయ సంఘ కార్యదర్శి శ్రీ కె. రాము నాయుడు తమ స్వాగత పత్రములో అనకాపల్లి తాలూకాలో బెల్లంమార్కెటింగ్, ఉత్పత్తి విషయాలను వివరించారు. గవర్నరుగారు ప్రసంగిస్తూ, ప్రజలు ఇటీవలి వరదబాధలకు ఏవిధంగా గురిఅయినది స్వయంగా తెలుసుకోవడానికి తాము వచ్చామని అన్నారు. కలెక్టరు, యితర జిల్లా అధికారులలో విశ్వాసముంచి ప్రజలు ధైర్యముతో పరిస్థితిని ఎదుర్కొనట్లు విని తాము చాలా సంతృప్తిపడినట్లు ఆయన చెప్పారు. ఇప్పటికి వీలైనన్ని తాత్కాలిక కార్యక్రమాలు అమలు జరిగినవి. వరద బాధ నివారణకోసం శాశ్వతదని ఇరువైపుల వరద కట్టలు బలపర్చడము వంటి శాశ్వత చర్యలుకూడా గైకొనబడగలవని ఆయన సూచించారు. కొత్తూరు, ఎలమంచిలి, జంపపాలెం ఇంకా ఇతర ప్రాంతాలను గవర్నరుగారు సందర్శించారు.

మంత్రుల పర్యటనలు

ప్లానింగ్, అభివృద్ధిశాఖామాత్యులు శ్రీ వి. వి. రాజుగారు డిసెంబరు 20 వ తేదీ ఉ. 9-35 గంటలకు కారులో నిజామాబాదువెళ్ళి జిల్లా విద్యధ్యక్షోపిక అధ్యక్షత వహిస్తారు. నిజామాబాదు, నవీపేటబ్లాకులు పరిశీలిస్తారు. ఆదిలాబాదుజిల్లా విద్యధ్యక్షోపికకూడా అధ్యక్షత వహించి, తిరిగి 23 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాదు వస్తారు.

ఆర్థిక శాఖామాత్యులు శ్రీ కె బ్రహ్మానందరెడ్డిగారు డిసెంబరు 22 వ తేదీ మధ్యాహ్నం 2-45 గంటలకు విమానంలో మద్రాసు వెళ్లి, అక్కడి నుండి వాల్తేరు వెడ్తారు. శ్రీ కాకుళం, విశాఖపట్నం, విజయవాడ, ఏలూరు, గుంటూరు, కొండపల్లి ప్రాంతాలు పర్యటించి, తిరిగి జనవరి 3 వ తేదీ అర్ధరాత్రికి హైదరాబాదుకు వస్తారు.

రైల్వేలకు కొత్తరకం వాగన్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 19

రైల్వే బోర్డు 1750 కొత్త నమూనా బ్రాడ్‌గేజ్ బోగీ వాగన్ల నిమిత్తం భారతీయ ఉత్పత్తి దాన్లకు ఆర్డర్లు ఇచ్చింది. ఈ వాగన్లకు 8 చక్రాలు ఉంటాయి. ఒక్కొక్కదాని బరువు 80 టన్నులు. మున్ముందు ఈ నమూనా ప్రకారం తయారు చేసిన వాగన్లనే కొనాలని నిశ్చయించారు.

భారతీయ రైల్వేలు చాలా కాలంగా 22 టన్నుల సరుకును మోయగల నాల్గు చక్రాలు కల్గిన వాగన్లను ఉపయోగిస్తున్నాయి. ఇక ముందు వాడబోయే వాగన్లు 55 టన్నుల సరుకును మోయగల్గుతాయి.

1959-60 వ సంవత్సరపు కార్యక్రమంలో మరో 4,000 కొత్తనమూనా వాగన్లకొనుగోలును అవకాశంకల్పించబడింది. 1960-61 నుండి మూసిఉండే వాగన్లలో నూటికి 50 వంతులు తెరచి ఉండేవాగన్లు ఆన్నిని కొత్తనమూనా ప్రకారం బోగీవాగన్లుగా నిర్మించాలని రైల్వేబోర్డు నిశ్చయించింది.

మీటరుగేజిలోగూడా 8 చక్రాలు గల వాగన్లను నడపాలనే ప్రతిపాదన రైల్వేబోర్డు పరిశీలనలో ఉన్నది.

కార్మికసంఘం నమోదు నిరాకరణ
అసెంబ్లీలో శ్రీ సంజీవయ్య గారి వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 19

విశాఖ పట్నం నౌకాశ్రయానికి సంబంధించిన ఒక కార్మిక సంఘాన్ని ప్రభుత్వం రిజిస్టర్ చేసుకోని కారణం తెలుపవలసిందిగా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఇ. సాంగయ్యగారు నేడు అసెంబ్లీలో కార్మిక మంత్రిని అడిగారు.

దానికి సమాధానమిస్తూ, కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్యగారు, ఆ కార్మిక యూనియన్ సాంవత్సరిక నివేదికను పంపలేదని, అదీకాక, అదే పేరుతో ఉన్న మరొక కార్మిక సంఘం నమోదు చేసుకోవలసిందిగా కోరటం జరిగిందని, అది కారణంగా ఆ కార్మిక సంఘాన్ని నమోదు చేసుకోలేదని తెలియపరిచారు.

సంక్షిప్త వార్తలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19

పబ్లిక్ రంగంలోని పారిశ్రామిక కార్మికుల సమస్యలకు సంబంధించి చర్చలను జరపటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు జనవరినెలలో సమావేశమౌతారని లోక్ సభలో కార్మికమంత్రి శ్రీ నందా నేడు ప్రకటించారు.

త్రివేండ్రం, డిసెంబర్ 19

ఆహార పరిస్థితిపై ఆందోళన సాగించిన 12 మంది పి. ఎస్. పి. సత్యాగ్రహులను నేడు పోలీసులు అరెస్టుచేశారు.

బొంబాయి, డిసెంబర్ 19

గత 16 వ తేదీన శస్త్రచికిత్స పొందినతర్వాత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ క్రమంగా కోలుకుంటున్నారని డాక్టర్ నానుభాయ్ దేశాయ్ ఇక్కడ ప్రకటించారు.

* * *

న్యూఢిల్లీ, డిసెంబరు 19

గృహ పరిశ్రమల వస్తువులపై విధించే ఎగుమతి పన్నును నాల్గవ వంతు తగ్గించాలని లోక్‌సభ అంచానాల సంఘం చేసిన సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించినది.

* * *

న్యూఢిల్లీ, డిసెంబరు 19

అఖిల పరిశ్రమల అంశంలో పరిశోధనలను ప్రోత్సహించటానికి గాను ఒక నిధిని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినది.

* * *

పారిస్, డిసెంబరు 18

ప్రాంక్ఫర్టిను రాజ్యాల సమస్యల పరిష్కారానికి పశ్చిమ రాజ్యాలు చేసిన ప్రతిపాదనలను రష్యా అలక్ష్యం చేసినదని అట్లాంటిక్ కూటమి మంత్రులు నేటి రాత్రి ఇక్కడ విమర్శించారు.

* * *

హైదరాబాద్, డిసెంబరు 20

శ్రీ చక్రవర్తి రాజగోపాలచారి గారి 80 వ జన్మ దినోత్సవం డిసెంబరు 22 వ తేదీన ఇక్కడ జాలాజీ భవన్‌లో జరుగుతుంది. విద్యామంత్రి శ్రీ పట్టాభి రామరావుగారు ఉత్సవానికి అధ్యక్షత వహిస్తారు.

* * *

సూరత్, డిసెంబర్ 19

ఇక్కడకు 6 మైళ్ళ దూరంలోగల కాదోడ్ గ్రామంలో తనపై దాడిచేసిన ఒక గుంపుపై ఒక పోలీసు తుపాకి ప్రేల్చిన ఫలితంగా ఒకరు గాయపడ్డారు.

* * *

కొలంబో, డిసెంబర్ 19

చైనా తీర సమీపంగా నిన్న విమానం కూలిపోయిన ఫలితంగా మరణించిన వారిలో ఇద్దరు బ్రిటన్లు ఉన్నట్టు నేడిక్కడ ప్రకటించ బడినది.

* * *

న్యూఢిల్లీ, డిసెంబర్ 19

కేంద్రప్రభుత్వం ఫిలిమ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను స్థాపించదలచినట్టు సమాచారశాఖమంత్రి శ్రీ బి.వి. కేశ్కర్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

* * *

కైరో, డిసెంబర్ 19

భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె కృష్ణమీనన్, అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌తో ఐదుగంటలసేపు చర్చలు జరిపారు.

సమావేశంలో అల్జీరియా సమస్యపై ప్రధానంగా చర్చ జరిగినట్టు తెలుస్తున్నది.

* * *

న్యూఢిల్లీ, డిసెంబర్ 19

బొగ్గు గని కార్మికులకు ఇవ్వబడుతున్న బోనస్ విషయం పునఃపరిశీలన జరుగుతున్నదని నేడు లోక్ సభలో కార్మికమంత్రి, కార్యదర్శి శ్రీ ఎల్.ఎస్. మిశ్రా వెల్లడించారు.

* * *

కరాచీ, డిసెంబర్ 18

"ఆజాద్ కాశ్మీర్" లోని మారుమూల ప్రాంతాలకు విమానాల రాకపోకలు వీలుకల్పిస్తూ పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌వేస్ "ఆజాద్ కాశ్మీర్" ప్రభుత్వంతో ఒక ఒడంబడిక కుదుర్చుకున్నది.

* * *

న్యూఢిల్లీ, డిసెంబర్ 18

ఇటీవల రష్యాలో పర్యటించి వచ్చిన భారతీయ న్యాయవాదుల రాయబార వర్గం అధికార ప్రతినిధి వర్గం కాదు గనక రష్యాలో న్యాయ-పరిపాలనా పద్ధతుల గురించి ఆ రాయబార వర్గం నివేదిక సమర్పించట మనే ప్రశ్నే లేదని లోక్‌సభలో న్యాయ శాఖ మంత్రి అన్నారు.

అధిక ఆహారోత్పత్తికి ఇంజనీర్ల తోడ్పాటు
గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ ఉద్బోధ

హైదరాబాదు, డిసెంబరు 19

రాష్ట్రంలో ఆహారోత్పత్తిని హెచ్చించడంలో ఇంజనీర్లు చేయదగినది ఎంతైనా ఉన్నదని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమ్‌సేన్‌సచార్ నేడు ఇక్కడ ఉద్బోధించారు.

గవర్నరు హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం 21 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ పంచవర్ష ప్రణాళికలను జయప్రదంగా అమలుపరచడంలో ఇంజనీర్లు ఎంతైనా తోడ్పడినారనీ, ఇక ముందుగూడా వారు ప్రముఖపాత్ర వహిస్తారనీ అన్నారు. "ఆహారోత్పత్తిని ఎలా హెచ్చించాలి?" అనేదే యిప్పుడు ముఖ్య సమస్య. రాష్ట్రంలో సాగుచేయదగిన భూమి 400 లక్షల ఎకరాలు ఉన్నవి. దీనిలో 289 లక్షల ఎకరాలుమాత్రమే సాగులోనికి తీసుకొని రాబడినవి దీనిలో ముఖ్యంగా డెల్టా ప్రాంతంలోమాగాణిసాగుక్రిందఉన్న 68 లక్షల ఎకరాలు చేరిఉన్నాయి. నదీలోయ ప్రాజెక్టులు అనేకం నిర్మించబడుతున్నవి. ఇంకా అనేక నదులకు ఆనకట్టలు కట్టి, వాటి జలాలను సద్వినియోగం చేసుకొనవలసి ఉన్నది. ఈ కార్యకలాపాలలో ఇంజనీర్ల బాధ్యత చాలా గురుతరమైనది. శ్రద్ధాసక్తులతో కష్టపడి పనిచేసినప్పుడే వారు ఈ బాధ్యతను నిర్వర్తించ గలుగుతారు. మీ అభిప్రాయాలను, నిర్భయంగా, నిష్పక్షపాతంగా మీరు వెలిబుచ్చాలి. నిర్ణీతకాలంలో ఒకానొక పథకాన్ని అమలుపరచ వీలు లేదనిగాని, ఆపథకాన్ని అమలుపరచడం అసలు వీలుకాదనిగాని మీకు తోచినట్లయితే ఆ మాట మీరు నిర్భయంగా చెప్పాలి. కదండాముకు గండ్లుపడ్డవి, సంకిలివంతెన దెబ్బతిన్నది. దూరదృష్టికి గాఢమైన ఆలోచనకూ ఇనిసవాళ్ళుగా ఉన్నవి" అని గవర్నరు అన్నారు.

శ్రీ గురుపర్షాద్

రాష్ట్ర రోడ్డురవాణా కార్పొరేషన్ ప్రధాన కార్యనిర్వహణాధికారి, సంస్థ నూతన అధ్యక్షుడుఐన శ్రీ గురుపర్షాద్ అధ్యక్షోపన్యాసమిస్తూ "ఇండస్ట్రియల్ మేనేజ్‌మెంట్ పూల్"ను స్థాపించడానికి ఖాతరప్రభుత్వం నిర్ణయించినందుకు సంతోషం వెలిబుచ్చారు. ఇంజనీరింగ్ అను భవం కల వారు మాత్రమే పరిశ్రమల అధిపతులుగా ఉండాలనే విషయాన్ని భారతప్రభుత్వం గుర్తించిందనడానికి ఇది నిదర్శనమన్నారు. ఇంజనీరుకు, అడ్మినిస్ట్రేటర్‌కు మధ్య సన్నిహిత అనుసంధానం ఉండడం అవసరమే ఐనప్పటికీ ఇంజనీరుకు ఆ ప్రధాన స్థానం ఇవ్వగూడదని అన్నారు.

ఉత్పత్తిని అధికం చేయడంలో ఇంజనీర్ల పాత్ర విషయమై శ్రీ గురుపర్షాద్ ప్రస్తావిస్తూ కార్మికులకు, కార్మిక యజమానులకు, ప్రభుత్వానికి మధ్య సంబంధాలు సంతృప్తి కరంగా లేవనీ, కార్మికులు బాధ్యతతో ప్రవర్తించేటట్లు చేయకపోతే దేశాభివృద్ధికి తీవ్రమైన ఆటంకం కలుగుతుందని అన్నారు. కార్మికులు బాధ్యతతో ప్రవర్తించకపోవటంవల్ల నే అన్ని స్థాయిలలోను ఉత్పత్తి తక్కువగా ఉన్నదనీ, పరిశ్రమలలో పెట్టుబడుల పై వచ్చేప్రతి ఫలం సంతృప్తి కరంగా లేదని అన్నారు. కార్మికులుబాధ్యతతో ప్రవర్తించడానికీ, ఉత్పత్తి హెచించడానికి ప్రభుత్వం ఏదో ఒక పథకాన్ని నిర్వచించాలని అన్నారు. ట్రేడ్‌యూనియన్లు సరియైన సిద్ధాంతాలపై పనిచేసే యెడల పరిశ్రమల మేనేజ్‌మెంటులో కార్మికులు పాల్గొనడం తనకు యిష్టమేనని శ్రీ గురుపర్షాద్ అన్నారు.

శ్రీ జగ్‌త్యానీ

అధ్యక్షపదవి నుండి విరమించుకుంటున్న శ్రీ జగ్‌త్యానీ ప్రసంగిస్తూ, భారత రిపబ్లిక్ ఆర్థిక విధానానికి ముందటి రెండు పంచవర్ష ప్రణాళికలు పట్టుకొమ్మలనీ, వీటి ద్వారా ఇంజనీర్లకు ఉద్యోగాలు దొరికే అవకాశం, దేశానికి సేవచేసే అవకాశం యేర్పడిందని అన్నారు. ఈ అవకాశాలను ఇంజనీర్లు బాగా వినియోగించుకుంటారని ఆయనఆశించారు. యువఇంజనీర్లుకేవలం సాంకేతిక విషయాలపై మాత్రమే దృష్టి లగ్నం చేయకుండా విశాలదృక్పథాన్ని అలవరచుకోవాలనీ, తమ క్రింద పనిచేస్తున్న కార్మికుల సమస్యలను మానవకారుణ్య భావంతో విచారించడం ఇంజనీర్ల విధులలో ముఖ్యమైనదనీ అన్నారు. పథకమైనా జయప్రదం కావాలంటే కార్మికులు విశ్వాసంగా పని చేయడం అవసరమని శ్రీ జగ్‌త్యానీ గారు అన్నారు.

శ్రీ జస్వాలాల్ గారు పాత అధ్యక్షుడు శ్రీ జగ్‌త్యానికి, కమిటీకి సంస్థకు వారు చేసిన ప్రశస్త సేవకు కృతజ్ఞతా పూర్వక వందనాలు సమర్పించారు. గవర్నరుకు, అతిథులకు శ్రీ డి పడాన్ హుసేన్ వందనాలు సమర్పించారు.

భారత దేశానికి ఘనా ప్రధాని ప్రయాణం

అక్రా, డిసెంబరు 20

భారత దేశంలో 10 రోజులపాటు పర్యటించటానికి గాను ఘనా ప్రధాని డాక్టర్ క్వామేను కుమా నేడు రాత్రి అక్రానుంచి విమానంలో బైలేరారు.

చిత్రకళా రచనలో పిల్లలకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వాలి
శంకర్ సలహా

దేశంలో బాల చిత్రకళను పోత్సహించటంలో ప్రఖ్యాత కార్టూనిస్టు (వ్యంగ్య చిత్రకారుడు) శంకర్ నిర్వహిస్తున్న పాత్రను ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు బహుధా ప్రశంసించారు.

శంకర్స్ వీక్లీ బాలల అంతర్జాతీయ చిత్ర ప్రదర్శనానికి ఎగ్జిబిషన్ మైదానంలో ప్రారంభోత్సవం చేస్తున్న సమయంలో ముఖ్యమంత్రి శంకర్ నిర్వహిస్తున్న పోటీల కారణంగా భారతదేశం పేరు అనేక దేశాలలో కళారాధకులకి పరిచయ మైందని అన్నారు. ఈ ప్రదర్శనం సందర్భంగా శంకర్ స్వయంగా హైదరాబాద్ వచ్చారు. తమ ప్రసంగంలో ఆయన విద్యావేత్తలు పిల్లలకు కాగితం, రంగులు ఇచ్చి సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వాలని, అలా చేస్తే వారిలో ఉన్న సృజనాత్మకశక్తి అభివృద్ధి చెందుతుందని అన్నారు. కొంతకాలంపాటు వారు గీచే గీతలకు అర్థం ఉండకపోవచ్చు, కాని వారిలో నుంచే విశేష ప్రతిభావంతులైన కళాకారులు పుడతారని శంకర్ అన్నారు

విద్యాశాఖ డైరెక్టర్ ధన్యవాదాలర్పించారు.

ఇంగ్లీషు మోజులోపడి మాతృ భాష విస్మరణ
తగదని శ్రీ విశ్వనాథ ఉద్ఘాటన

హైదరాబాద్, డిసెంబరు 18

నిన్న నిజాం కళాశాలలో ప్రారంభమైన నవమ ఆంధ్ర అభ్యుదయోత్సవాలలో కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు ప్రసంగిస్తూ ఇంగ్లీషు చదువువల్ల మనం స్వభాషయైన తెలుగును మరచిపోయినామని అన్నారు.

"తెలుగు భాష మృదుమధురమైన భాష. లలితమైన భాష. తెలుగులోని నుడి కారపు సొబగు, వాక్య నిర్మాణ సౌందర్యము మరే భాషలోను లేదు. ఇంగ్లీషు భాషా దాస్యం వల్ల మనం దీన్ని భాషను మరచిపోయినాము. తెలుగుకవులను, తెలుగుకవిత్వాన్ని ఆదరించలేని దుస్థితి మనకు యేర్పడింది." అని కవిసామ్రాట్ అన్నారు.

ఈ ఉత్సవాలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర అసెంబ్లీసభ్యులు శ్రీ ఎమ్. ఆర్. అప్పారావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి ఉత్సవాలను ప్రారంభిస్తూ కేవలమూ వినోదంకోసం మాత్రమే ఈ ఉత్సవాలు జరుపగూడదనీ, నూత్న కళాకారులను ప్రోత్సహించడానికి గూడా ప్రయత్నించాలనీ అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగి తమ తోడి విద్యార్థులు, విద్యార్థినులు ప్రదర్శిస్తున్న కళా వైభవాన్ని అభినందించి ఆనందించడం అలవరచుకోవాలని అన్నారు.

ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. మధుసూదనరెడ్డి గారు అతిథులను ఆహ్వానించారు. "తెలుగేవాడనైన నేను తెలుగులో మాట్లాడజాలనందుకు లజ్జిస్తున్నాను. తెలుగు బాగా నేర్చుకొని వచ్చే సంవత్సరం తెలుగు మాట్లాడడానికి ప్రయత్నిస్తాను" అని ఆయన అన్నారు.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు ప్రసంగిస్తూ "కృష్ణదేవరాయల కాలంలో తెలుగు భాషకు, తెలుగు కవిత్వానికి కలిగిన మహర్దశను గూర్చి ప్రస్తావించారు. దేశ భాషలలో తెలుగు లెస్సని దెప్పిన శ్రీ కృష్ణదేవరాయలు ఆంధ్రకవులను పోషిస్తూ ఉండడం వల్ల ఆయన ఆదరాభిమానాలకు పాత్రం కావాలనే ఉద్దేశంతో ఇతర భాషలు మాట్లాడేవారు కూడా తెలుగు కవిత్వం చెబుతూ ఉండేవారనిఅన్నారు. ఇంగ్లీషు భాషకంటె, హిందీ భాషకంటె గూడా తెలుగు సొంపైనదనీ, తెలుగు భాషలోని సమాసాలసొబగు మరే భాషలోనూ లేదని అన్నారు. మన మాతృభాష యెంత గొప్పదో గ్రహించి, దాన్ని చక్కగా నేర్చుకోవాలని ఉద్బోధించారు.

శ్రీ ఎం. మంగపతిరావు కుమారి సరోజిని గీతాలు పాడారు, శ్రీ ఎం. ఆర్. గోపాలరావుగారు తమ నృత్య ప్రదర్శనంలో సభికులను ముగ్ధులనుగా చేశారు. ఉస్మానియా వైద్యకళాశాల వారు "ఉల్టా సీదా", లా సాయంకళాశాలవారు "మాయలోప్పులు", వి. వి. సాయంకళాశాలవారు "వెంకన్న కావురం" అనే నాటికలు ప్రదర్శించారు.

మఖ్దుల్ తాలూకా రైతు కాంగ్రెస్

మరికల్లు, డిసెంబరు 17

మఖ్దుల్ తాలూకా రైతు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం డిసెంబరు 28వ తేదీఆదివారంసాయంత్రం4గంటలకు మరికల్లులో జరుగుతుంది. గాంధీ జయంతి వారం పదయాత్ర నిషేధిక, నీటి పారుదల, చెరువుల, కుంటల మరమ్మతు, జాతీయ విస్తరణ కార్యక్రమ సందర్భాన తీసుకొనవలసిన చర్యలు, భూ సంస్కరణల గరిష్ఠ పరిమితి మొదలగు విషయాలు చర్చింప బడతవి. రైతుల కష్టనిష్ఠూరాలను గూర్చి సమావేశానికి మూడు రోజులు ముందుగా అందిన దరఖాస్తులను కార్యవర్గం చర్చించి తీర్మానాలుచేస్తుంది. తాలూకాలోని వివిధ ప్రాంతాలలో ఉన్న కార్యవర్గ సభ్యులకు ఆహ్వానాలు పంపబడినవి. అందరివారు ఇదే ఆహ్వానమని భావించి సమావేశంలో పాల్గొని జయప్రదం చేయగలరని కార్యదర్శి శ్రీ గంధం నాగేశ్వరరావు గారు విజ్ఞప్తి చేస్తున్నారు.

మఖ్దుల్ తాలూకాలో దేవాలయాల పునరుద్ధరణ

మరికల్లు, డిసెంబరు 16

మఖ్దుల్‌లోని ఆంజనేయ దేవాలయం ధర్మశాలతో సహా శ్రీ పొగాకు శిద్దణ్ణగారి విలాశంతో రాతితో నిర్మించబడింది. గాలి గోపురం నిర్మించడానికి శ్రీ ఆర్. కె. లక్ష్మయ్య

కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
పోస్టాయపేట, మద్రాసు-14.
ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు:—
నీతారామ జనరల్‌స్టోర్స్ ఏజన్సీస్,
విజయవాడ—సికింద్రాబాద్

శూలహరణి

పరిణామ శూలకు లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధి గాంచిన దివ్యౌషధం పై వ్యాధి ఎన్ని సంవత్సరముల నుంచి యున్నా, ఎంత సోడా పుప్పు సేవించి యున్నా, ఏ వయసులో యున్నా, బాగుచేయబడును. ఆపరేషన్ అవసరము లేదు. 15 రోజుల మందు ఖరీదు రు. 20/- ముందుగా రు. 5/- అడ్వాన్సు పంపవలెను.

అనుభవ వైద్యశాల
నెల్లూరు-పోస్టు నెం: 71
బ్రాంచ్: 177, గోవిందప్పనాయక్ వీధి మద్రాసు-1. స్టాకిస్టులు: పి పాపులర్ డిస్ పెన్సింగ్ మాన్యుఫాక్చరింగ్ కెమిస్ట్స్ స్టేషన్ రోడ్ సికింద్రాబాద్ (Swastk)

ప్రపంచంలో ఎవరిని పిచ్చివాళ్ళుగా ఉండనివ్వను. చికిత్స ఖర్చు నెలకు రు. 75/- మొదట్ ఆయిల్‌కు రు. 4/-

హకీమ్ మనోహర్ లాల్ మిశ్రా
పిచ్చి ఆసుపత్రి, చౌక్ మైదాన్ ఖాన్, చార్ మినార్ హైదరాబాద్

విటమిన్లు, మాంసకృత్తులతోను నిండిన భోజనానికి, పుష్కలంగా గాలివచ్చే విశాలమైన గదులకు ప్రసిద్ధి గాంచినది

AZIZIA HOTEL
BOARDING & LODGING
STN. RD. NAMPALLY, HYD (PHONE: 4316)



ఎక్స్-స్టాకు నుంచి
నాణ్యమైన
మేంగనీస్ ఉక్కు
లభించును

పార్కర్. పెర్గసన్, గుడ్‌విన్, హీడ్‌ఫీల్డు, బాక్స్‌టర్, థోమస్ ఫ్లాట్స్. ఫియెరింటిని, యూనివర్సల్ గ్రాండ్యులర్, మాస్‌డెన్, బింగెస్టు, గ్రైరేటరీ స్టోన్ క్రషర్స్, గ్రామ్యులేటర్స్‌కు ఫిక్సెడ్ మరియు స్వింగ్ జాస్ నమూనాలుపంపితే ఏ మెషీన్‌కైనా జాస్ తయారుచేయబడును

—క్రింది చిరునామా వారితో సంప్రదించండి:—
జనరల్ మెషినరీ అండ్ ఎలక్ట్రికల్ స్టోర్స్ (ప్ర)లి.,
బోరూమ్; 133, క్యానింగ్‌స్ట్రీట్, కలకత్తా-1.
మెయిన్‌రూమ్: 133, క్యానింగ్ స్ట్రీట్, కలకత్తా-1.

* క్రిస్‌మస్ కేక్స్ *
* సొగసైనవి * పుష్టికరమైనవి * రుచికరమైనవి
రకరకాల డిజైన్లలో సప్తవర్ణాలలో దొరుకును

ఎంబసీ కేఫ్
ఉన్నతశ్రేణికిచెందిన బేకర్స్—కన్ఫెక్షనర్స్
చుట్టలు, సిగరెట్లు, స్టేషనరీ, ఫ్యాన్సీగూడ్స్‌లలో డీలర్లు
బషీర్‌బాగ్, హైదరాబాద్ (ఆం.ప్ర)
(A.C.A)

దిగ్విజయమైన 3వ వారం!
విజయవారి
మాయాబజార్
(పూర్తి రంగుల గేవాకలర్ చిత్రం)
సావిత్రి, ఎన్.టి. రామారావు, నాగేశ్వరరావు, గుమ్మడి, ఎస్.వి. రంగారావు, రేలంగి, సూర్యకాంతం
సాగర్ - హైదరాబాద్
ఆటల సమయాలు: 2-45, 6-15, 9-30
(TRUPIX) —విజయరిలీజ్—

నేడే చూడండి! నేడే చూడండి!!
ప్రభా ప్రొడక్షన్స్ వారి
ఆడపెత్తనం
అంజలీదేవి, నాగేశ్వరరావు, రేలంగి, కన్నాంబ, రాజసులోచన, గుమ్మడి, కుటుంబరావు, సూర్యకళ
కమల్ టాకీస్ - హైదరాబాద్
ఆటల సమయాలు: 2-45, 6-15, 9-30
(Cima) — శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —

నక్షత్ర ఫలితాలు

టి. యస్. పి. శాస్త్రి

డిసెంబర్ 21 నుంచి 27 వరకు

ధరలు: వెండి బంగారాలు స్వల్ప తేజి. ప్రత్తి, నూలు తేజి. నూనెలు, వేరుశెనగ పప్పు 28 నుంచి తేజి, ధాన్యాలు,అపరాలుసరసముగాఉండును

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

ఈ వారంలో మీ ప్రశాంతతకు కొంత భంగం కల్గే సూచనలు కానవస్తున్నవి. మీరు ప్రయత్నించిన కార్యము ఒక నిర్ణయానికి వచ్చే సమయంలో అడ్డంకులు కల్గును. ఇందుకు మీకుతోడు నీడగా పని చేసిన వ్యక్తుల అజాగ్రత్త కారణం. అయితే మీరు నిరాశ చెందవలసిన పని లేదు, స్వయం కృషితో తిరిగి సాధిస్తారు. డబ్బు ఖర్చు పెరిగిపోతుంది. బంధు మిత్రవర్గంతో నిష్ఠూరాలు రాగల సూచనలున్నవి. ఇతరుల వ్యవహారాలలో జోక్యం కలుగచేసుకోకుండా ఉండడం మంచిది. దూర ప్రయాణాలకు అవకాశముంది. గొప్పవారితో సంప్రదింపులు చేస్తారు. విలువగల వస్తు వాహనాలు కొంటారు. వృత్తి వ్యాపారాలలో మార్పులను గురించి ఆలోచనలు చేస్తారు. ఉద్యోగంలో స్థాన చలనంకల్గే అవకాశాలున్నవి. 21,22 పుణ్య కార్యాలు, డబ్బుఖర్చు 23,24,25 గౌరవం, పెద్దల సహాయం, సంతోషం, శుభవార్తలు. 26,27 కుటుంబ చికాకులు, అసంతృప్తి, బద్ధకం, వృథాశ్రమ.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి, మృగశిర1,2)

మీరు ఇతరుల సలహాలను ముందు వెనుకలు ఆలోచించకుండా అనుసరించడంవల్ల వృథా ఖర్చులు, అనవసరపు ఉపద్రవాలు రావడానికి అవకాశాలున్నవి. రావలసిన డబ్బు సకాలానికి చేతి కందదు. ఖర్చులు విపరీతంగా పెరిగిపోతాయి. కుటుంబంలో ఒకరి మాట ఒకరికి పొసగక పోవడం వల్ల చికాకులు ఏర్పడవచ్చు. గృహాలు, భూములవల్ల ఆదాయం పెరిగే సూచనలున్నవి. మీ ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండండి. కోర్టు పనులలో అనుకూలత ఉంటుంది. గాయాలు,వివాదాలు రాకుండా హుషారుగా ఉండండి వృత్తి వ్యాపారాలలో లాభం కల్గుతుంది. ఉద్యోగంలో శ్రమ ఎక్కువ. 21, 22 త్రిప్పట, డబ్బు ఖర్చు, బద్ధకం; 23,24,25 అధికార్ల సహాయం, ధనలాభం, సంతోషం; 26,27 అడ్డంకులు, సందేహాలు, అవమానం.

మిధునం

(మృగశిర 3,4 ఆరుద్ర, పునర్వసు 1, 2, 3)

ఈవారంలో మీటర్పు మీ మ్మల్ని కాపాడుతుంది. మీ ప్రయత్నాలకు అన్నిహంగులూ ఏర్పడుతాయి. డబ్బు ఇబ్బందులుండవు. భాగస్తులతోసమయోచితంగా సంప్రదించాలి. యంత్రాలు, వాహనాలవల్ల ధనహాని కల్గుతుంది. వివాదాలలో జయంకల్గుతుంది. పదిమందిలో గౌరవం, పలుకుబడి సంపాదించుకుంటారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. అప్పుడప్పుడు మీ శక్తిని మీరు తెలుసుకోలేక అనుమానాలు పడుతూ ఉంటారు. అధికార్లవంటివారిని కలుసుకుంటారు. కుటుంబఆరోగ్యం సరిగా ఉండదు. వృత్తివ్యాపారాలలో శ్రమతో కూడిన లాభం. ఉద్యోగంలో తృప్తి ఉండదు. 21,22 బంధుమిత్రదర్శనం, ధనలాభం, పుణ్యకార్యాలు, 23,24,25 త్రిప్పట, డబ్బుఖర్చు, స్త్రీలతోకలహం, 26,27 వ్యవహారి అనుకూలత, విందులు, సద్గోష్ఠి.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మీకు ఈ వారంలో మనోధైర్యం పెరుగుతుంది. మీ ఆలోచనలు ఇతరులకు ఉపయోగపడతాయి. గొప్పవారి పరిచయం చేస్తారు. వాహనాలవల్ల ప్రమాదాలు కలిగే సూచనలున్నవి. రాబడికి మించిన ఖర్చులు సంభవం. స్థిరాస్తి వ్యవహారాలలో అనుకూలత తక్కువ. సంఘంలో గౌరవం, పలుకుబడి పెరుగుతుంది. సంతానంతో అభిప్రాయ భేధాలు ఏర్పడవచ్చు. మీ ఆరోగ్యం బాగుండదు. వృత్తివ్యాపారాలలో ముందడుగు వేయగలుగుతారు. ఉద్యోగంలో అభివృద్ధి కనబడుతుంది. 21 నుంచి 25 విజయం, ధనాదాయం, పుణ్యప్రసంగాలు, ప్రయాణాలు, విందులు, 26, 27 డబ్బుఖర్చు, వృథాప్రయత్నాలు, బద్ధకం, వైరాగ్యం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1)

గత వారం కంటె ఈ వారం అనుకూలంగా ఉంటుంది. బంధువుల రాక సంతోషాన్ని కల్గిస్తుంది. అధికార్లను కృప చరచడానికి విశేషంగా ఖర్చు చేస్తారు. పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. స్పెక్యులేషన్‌లో మనసు పరుగెత్తుతుంది. కోపాన్ని తగ్గించండి. కోర్టు వ్యవహారాలలో అనుకూలత కల్గుతుంది. ఇతరులతో డబ్బులావాదేళీలు పెట్టుకోవద్దు. కుటుంబ పెద్దలతో అభిప్రాయ భేదాలు రావచ్చు వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి. ఉద్యోగం ప్రశాంతంగా గడిచి పోతుంది. 21, 22 అశాంతి, వివాదాలు, త్రిప్పట, డబ్బు ఇబ్బందులు; 23 నుంచి 27 కార్యజయం. సంతోషం, సద్గోష్ఠి, విందులు

కన్య

(ఉత్తర 2,3,4 హస్త, చిత్త 1,2)

ఈవారం మీరుఅనుకున్నంతమేలుగా కనపడదు. ఒక రకంగా పనులు అయినాయని ధీమాతో ఉంటే,అనుకోని అసంఖ్యాలవల్ల ఎదురు గుండా కనపడేది అనుభవించలేరు. ఆదాయానికి లోటు లేకపోయినా నిలవమాత్రం పూజ్యంగా ఉంటుంది. ఎవరో ఒకరువచ్చి మీ సహాయాన్ని అర్థిస్తూఉంటారు. కుటుంబంలో శుభ పుణ్యకార్యాలు నెరవేరుతాయి. బంధువులు, మిత్రుల రాకపోకలతాకిడి ఎక్కువగా ఉంటుంది. కోర్టుపనులకు దూరంగా ఉండడం మంచిది. ఆరోగ్యము సరిగా ఉండదు. స్థిరాస్తి వ్యవహారాలు అశాంతి కల్గించును. ఆప్తులతో అభిప్రాయభేదాలు రావచ్చు. వృత్తి వ్యాపారాలు తృప్తిగా సాగును. ఉద్యోగంలో విశ్రాంతి తక్కువ 21 నుంచి 25 అజీర్ణం, వస్తు ధననష్టం, అకస్మాత్ ప్రయాణాలు, కార్యభంగం, 26,27 విందులు, కార్యసాధన, సంఘ గౌరవం అధికార్ల దర్శనం.

తుల

(చిత్త 3,4 స్వాతి, విశాఖ 1,2,3)

మీకు గ్రహబలం అనుకూలంగా ఉంది. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగును. ప్రయాణ బడలికవల్ల స్వల్ప అస్వస్థత కల్గవచ్చు. ఆదాయం కన్నా ఖర్చు ఎక్కువగా చేస్తారు. ఇతరులకు శక్తికి మించిన సహాయం చేసి ఋణం చేస్తారు. పరోక్షంలో ఉన్న వ్యక్తులను కలుసుకొని సంప్రదింపులు చేస్తారు. కుటుంబంలో ఆనందాన్ని పొందుతారు. బంధు మిత్రులతో వినోద కాలక్షేపం చేస్తారు. వ్యవహారాలలో జయం కల్గుతుంది. నౌకరీలో మార్పులు చేసే సూచనలున్నవి. స్థిరాస్తి అభివృద్ధికి పరోక్షక అనుకూలత కనపడుతుంది. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉంటాయి. ఉద్యోగం పరోక్షంగా నడిచిపోతుంది. 21, 22 సంఘ కార్యాలు, సద్గోష్ఠి, వినోదాలు, పుణ్యకార్యాలు; 23 నుంచి 27 అనారోగ్యం, అశాంతి, పనుల యందు నిర్లక్ష్యత, దుబారా ఖర్చులు, స్వల్ప గాయాలు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

మీరు విశేషంగా కష్టపడకుండానే మీ పనులు నెరవేరే అవకాశం ఉన్నది. హోదాలోఉన్న వ్యక్తులవల్ల మెప్పు పొందుతారు. అయితే మీ సహచరులతో నోటి దుడుసుతనంవల్ల నిష్ఠూరాలు తెచ్చుకుంటారు. సంతానంవల్ల సంతోషం కలుగుతుంది. దూర ప్రయాణాలు చేస్తారు డబ్బు ఇబ్బందులుండవుంస్థిరాస్తికి సంబంధించిన పనులు అనుకూలించును. మాతృవర్గ బంధువులనుంచి అసంతృప్తికరమైన వార్తలు వచ్చు. కుటుంబంలో చిన్న చిన్న కలహాలు వచ్చే సూచనలున్నవి. సంఘ రాజకీయాలలో తలదూర్చవద్దు. కోర్టు కచ్చేరీ పనులు సాహసంతో నిర్వహించ కలుగుతారు. వృత్తివ్యాపారాలు ప్రోత్సాహంగా సాగిపోతాయి. ఉద్యోగం అభివృద్ధిగా ఉంటుంది. 21 నుంచి 25 శుభకార్యాలోచనలు, డబ్బురాబడి, పెద్దల సహవాసం, సంతోషం, 26, 27 అనుమానాలు, తీర్థకోశసంబంధమైన ఆనారోగ్యం, డబ్బునష్టం. కోపం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ1)

ఈవారం పైకి అన్ని విధాలా బాగున్నా మీ మనసుకు శాంతి ఉండదు. పిల్లల ఆరోగ్యం బాగుండదు. డబ్బు విశేషంగా ఖర్చు కౌతుంది. అధికార్ల వల్ల మంచి పేరు తెచ్చుకుంటారు. వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. స్థిరాస్తి ప్రయత్నాలకు ఆటంకాలు సంభవం. సంఘంలో పేరు ప్రతిష్టలు సంపాదిస్తారు. ప్రయాణాలు చెయవలసి వస్తుంది.విద్యాభివృద్ధికి కాలం బాగుంది. యంత్రాల వల్ల లాభపడతారు. బంధుమిత్రాదుల శుభకార్యాలకు సహాయపడతారు. నౌకర్లతో వివాదాలు వచ్చే అవకాశాలున్నవి. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి, ఉద్యోగంలో అనుకూల మార్పులు. 21, 22 అనారోగ్యాలు, డబ్బు ఖర్చు, విసుగుదల; 23 నుంచి 27 కార్యజయం, పెద్దల సహవాసం, వైరాగ్యాలు, సద్గోష్ఠి.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణం, ధనిష్ట 1,2)

మీ పనులు చురుకుగా సాగిపోతాయి. మీరు అనుకున్న ప్రకారం సహాయం లభిస్తుంది. డబ్బుకు లోటుండదు కుటుంబంలో ఆరోగ్యం బాగుండదు అందు నిమిత్తం ఖర్చులు పెరగవచ్చు. స్థిరాస్తి, భూముల వల్ల లాభం కల్గుతుంది. కోర్టు కచ్చేరీ పనులు పురోగతౌతాయి. పనులకోసం తిరుగుడు ఎక్కువగా ఉంటుంది. ఆప్తుల శుభ సంతోష కార్యాలలో మీరు విశేషబాధ్యత వహిస్తారు. దాయాదులతో అభిప్రాయభేధాలు రావచ్చు. స్పెక్యులేషన్ వంటి సాహసాలకు దిగవద్దు గౌరవ మర్యాదలకు లోటుండదు. వృత్తివ్యాపారాలలో ప్రోత్సాహకరమైనమార్పులురావచ్చు.ఉద్యోగంలోహోదా పెరుగుతుంది. 21 నుంచి 23 అసంతృప్తి, అనుమానాలు, వ్యవహారాలలో ఆలస్యం, డబ్బు ఖర్చు, ప్రయాణాలు. 26, 27 పుణ్య కార్యాలు, అధికార్ల దర్శనం, సంతోషం, సాహస కార్యాలు, ధనలాభం.

కుంభం

(ధనిష్ట 3, 4 శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఈ వారంలో పది మందిలో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఎక్కడికి పోయినా కార్యసాధన చేయగల్గుతారు. అందుకు తగినట్టు మీకు ధైర్య సాహసాలు పెరుగుతాయి. డబ్బురాబడి, పెరుగుతుంది. వ్యవహారాలు బాగా అనుకూలించే అవకాశం ఉన్నది. యంత్రాలు, లోహములవల్ల లాభిస్తుంది. స్థిరాస్తి, భూములు కొనడం, అమ్మడం అనుకూలిస్తాయి. కోర్టు వ్యవహారాలలో జయం కల్గుతుంది. సంతానంవల్ల సంతోషం కల్గుతుంది. ఇతరులపనులకోసం విశేషంగా కృషిచేస్తారు. అధికార్ల సహాయం పొందుతారు. త్రిప్పట ఎక్కువ. స్పెక్యులేషన్‌లోఉత్సాహం పెరుగుతుంది. వృత్తివ్యాపారాలు పెంపుదల చేస్తారు. ఉద్యోగం అభివృద్ధిగా ఉంటుంది. 21,22 శుభవార్తలు, సద్గోష్ఠి, డబ్బురాబడి, అధికార్ల దర్శనం, విందులు, వినోదాలు, 23 నుంచే 27 వివాదాలు, డబ్బు ఖర్చు, అవమానం,కార్యాలస్యంఅనుమానాలు.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

మీకు తొగడ కొన్నివారాలకంటె ఈవారం బాగాఉంటుంది. మీ పనులలో ధైర్యంకల్గుతుంది. గొప్పవారిసహాయం లభిస్తుంది. ఆదాయంలో పెరుగుదల కనపడుతుంది. స్థిరాస్తి అభివృద్ధికొరకు డబ్బు ఖర్చుచేస్తారు. బంధుమిత్రులరాకపోకలు ఎక్కువగాఉంటాయి. స్వంత బాధ్యతలు నిర్లక్ష్యంచేసి ఇతరులకు ఉపకారాలుచేస్తారు. కోర్టుకచ్చేరీవ్యవహారాలలో జయంకల్గుతుంది. పదిమందిలో పేరుప్రతిష్టలు సంపాదిస్తారు. ఒక్కొక్కప్పుడు మిమ్మల్నిమీరు మరచి మాట్లాడుతారు. కుటుంబ విషయాలలో మెళకువగా వ్యవహరించండి. వృత్తివ్యాపారాలలో అభివృద్ధికనపడుతుంది. ఉద్యోగప్రయత్నాలు అనుకూలిస్తాయి. 21, 22 కుటుంబ చికాకులు, డబ్బు ఖర్చు, ప్రయాణాలు; 23, 24, 25 సంతోషవార్తలు, డబ్బురాబడి, అధికార్ల దర్శనం, కార్యజయం, 26, 27 అనుమానాలు, బంధువులతో వివాదాలు.

ఆంధ్రజనత
ఆదివారం, డిసెంబర్ 22, 1958

హైదరాబాద్

ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 వి. వి. పాటన్‌కర్, ఎస్. నరహరి: తబ్లా 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీత పాఠం 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 పి. కుప్పస్వామి: వయొలిన్ 1-00 హైదరాబాదు బి వలె 1-30 సారంగి నిలయ విద్వాంసుడు 1-50 తెలుగున వార్తలు 2-00 సితార్: నిలయవిద్వాంసుడు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సితార్: నిలయవిద్వాంసుడు 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వినోదకార్యక్రమము (హిందీ) 7-00 తెలుగున వార్తలు 7-15 బేగమ్‌కీ ఫర్మాయిష్: నాటిక (ఉర్దూ) రచన: "ఆవారా" 7-30 హైదరాబాదు బి వలె 9-00ఆంగ్లమునవార్తలు; 9-15 ఉర్దూలో వార్తలు 9 - 30 వి. వి. పాటన్‌కర్, ఎస్. నరహరి: తబ్లా 1000 హైదరాబాదు బి వలె 11-00 వాతావరణ,సూచన, ప్రసార సమాప్తి.

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-15 కలియుగ వైకుంఠం (తిరుపతి) రూపకము 7-45 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 మహిళా సమాజం; మరపురాని మహిళలు: చరిత్రలో -జానాబాయ్ (ప్రసంగము) 1-30 హైదరాబాద్ ఎ వలె 2-10 లలిత సంగీత్ 2-20 హైదరాబాద్ ఎ వలె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి, భూసంస్కరణలు (ప్రసంగము) నైతిక విలువలు; సౌశీల్యము (ప్రసంగము) ప్రకటనలు. ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15గ్రామస్థుల కార్యక్రమము,"ప్రణాళికకు సాయంచేయండి-మీకు మీరు సాయం చేసుకోండి" 7-30 సంగీతోత్సవము 7-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-45 విజయవాడ వలె 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 లలిత్‌సంగీత్ 9-30 సంగీతోత్సవము 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభోదయం 6-35 వర్తమాన విశేషాలు 6-40 భక్తిరంజని గోపాలదాసు కీర్తనలు 7-00 తెలుగున వార్తలు 7-15 కలియుగ వైకుంఠం (తిరుపతి) నిర్వహణ: బందా కనకలింగేశ్వరరావు 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళా సమాజం 1-30 ఎమ్.ఎల్. వసంతకుమారి 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 నాతాదరణ సూచన, ప్రసార సమాప్తి. 3-00 మహాయానము (సంగీత రూపకము) 4-00 వయొలిన్: నిలయ విద్వాంసుడు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము. ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగునవార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీతోత్సవము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 జాతీయ పన్నులు, ఖర్చు (చర్చ) 9-30 సంగీతోత్సవము 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఈవారం బాగాఉంటుంది. మీ పనులలో ధైర్యంకల్గుతుంది. గొప్పవారిసహాయం లభిస్తుంది. ఆదాయంలో పెరుగుదల కనపడుతుంది. స్థిరాస్తి అభివృద్ధికొరకు డబ్బు ఖర్చుచేస్తారు. బంధుమిత్రులరాకపోకలు ఎక్కువగాఉంటాయి. స్వంత బాధ్యతలు నిర్లక్ష్యంచేసి ఇతరులకు ఉపకారాలుచేస్తారు. కోర్టుకచ్చేరీవ్యవహారాలలో జయంకల్గుతుంది. పదిమందిలో పేరుప్రతిష్టలు సంపాదిస్తారు. ఒక్కొక్కప్పుడు మిమ్మల్నిమీరు మరచి మాట్లాడుతారు. కుటుంబ విషయాలలో మెళకువగా వ్యవహరించండి. వృత్తివ్యాపారాలలో అభివృద్ధికనపడుతుంది. ఉద్యోగప్రయత్నాలు అనుకూలిస్తాయి. 21, 22 కుటుంబ చికాకులు, డబ్బు ఖర్చు, ప్రయాణాలు; 23, 24, 25 సంతోషవార్తలు, డబ్బురాబడి, అధికార్ల దర్శనం, కార్యజయం, 26, 27 అనుమానాలు, బంధువులతో వివాదాలు.

వాషింగ్‌టన్, డిసెంబర్ 18

వచ్చే జనవరి నెలలో రెండు వారాలపాటు వాషింగ్‌టన్‌లో గడపటానికి ప్రధాన ఉప ప్రధాని శ్రీ అనాస్టాస్ మికోయాన్‌కు అమెరికా ప్రభుత్వం ఈ రోజున అనుమతి నిచ్చింది.

పోయిన యౌవనము

మరియుఆరోగ్యమును సంపాదించి, మళ్ళీ తమ వివాహానందమును, యోగ్యతనుసంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధడాక్టరు, చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి.డాక్టరుగారు తమ 40సంవత్సరాల దివ్యానుభవముతో, నిరాశచెందిన వేలకొలది యౌవ్వనులకుజీవించడానికిఇచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశం వల్ల లాభం పొందండి. స్త్రీ,పురుషులకుఉన్నగుప్తవ్యాధులను గూడా నమ్మకంగా బాగు చేస్తారు. సంప్రదింపువేళలు: ఉదయం 8నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్‌హాల్
నాంపల్లి చమన్, హైదరాబాద్

ఇన్ఫ్లుయెంజా!
రాకుండా చేసే దివ్యౌషధం
C.A.Q
REGD. TRADE MARK

CQ-12-5A

చలి, ఇన్ఫ్లుయెంజా, జబుబు ఉష్ణ జ్వరం, కీళ్ల వాతం మొదలైనవాటిపై అమోఘంగా పనిచేస్తుంది.

సి. ఎ. క్యూ
ప్రతిచోట దొరుకును

స్పెన్సర్ అండ్ కంపెనీ లిమిటెడ్
మద్రాసు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ మరియు ఇతర శాఖలు

అందమైన
సిల్కు-
చీరలు
వీటిలో ఉన్న ప్రత్యేక
అకర్షణ వల్లనే
లక్షలాది మంది ధరిస్తున్నారు
మీరు కూడా నేడే ప్రయత్నించండి
దేశంలో ఎక్కడైనా దొరుకుతాయి

AURANGABAD SILK MILLS
REGD. TRADE MARK

తయారు చేయువారు:
ఔరంగాబాద్ సిల్కు మిల్స్
పైఠాన్ రోడ్ : : ఔరంగాబాద్

నేడే చూడండి! నేడే చూడండి!!
ప్లాజా
PLAZA
పికింద్రాబాద్
ఫోన్: 65555
సెసిల్ బి. డీమిల్లీ సమర్పించు
దిటెన్ కమాండ్‌మెంట్స్



రూ. 3-50, 3-00తరగతులకు అడ్వాన్సుబుకింగ్ ప్రతిరోజు పగలు 11 గం॥, 1 గం॥ మధ్యగలదు

ప్రవేశ రుసుములు: ఫ్రెస్ సర్కిల్ రూ. 3-50; స్టాల్స్ రూ. 3-00
మొదటి తరగతి రూ. 1-80, రెండవ తరగతి రూ. 0-90

ప్రతిరోజు రెండు ఆటలు: 5-00, 9-15
ఆదివారం మాత్రం ఉదయం 10 గంటలకు ప్రత్యేక ఆటకలదు.

(CIMA)

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్
ఉస్మాన్‌గంజ్, ఫోన్: 4255
శనివారం 20-12-58

సన్నబియ్యం కొ॥	52-0-0 53-0-0
సన్న బియ్యం	65-0-0 73-0-0
దొడ్డు బియ్యం	49-0-0 50-8-0
బియ్యం అక్కుళ్లు	51-0-0 64-0-0
19 నెం. బియ్యం	51-0-0 52-2-0
గొట్టెబియ్యం	47-0-0 48-0-0
24 నెం. బియ్యం	68-0-0 69-0-0
కుసుమబియ్యం	63-8-0 64-8-0
ఢిల్లీ భోగాలు	64-0-0 65-8-0
కె. 12 బియ్యం	64-0-0 65-0-0
తెల్ల జొన్నలు	38-8-0 41-8-0
దట్టి ,,	29-0-0 32-0-0
పచ్చ ,,	32-2-0 —
పసుపు	56-0-0 61-5-0
కందులు	65-4-0 65-8-0
ఎర్రకందులు చి॥	60-2-0 61-5-0
పెసలు	58-8-0 68-14-0
మినుములు	49-0-0 52-6-0
శనగలు	58-8-0 65-8-0
ఉలవలు	36-0-0 --
బెల్లము	38-0-0 48-0-0
యస్. కె. కె.	65-0-0 66-0-0
మిర్చి	80-0-0 192-8-0
చింతపండు	60-0-0 75-0-0
ఉల్లిగడ్డ	14-0-0 22-0-0
గోధుమలు	75-0-0 84-0-0
కుసుమలు	52-8-0 ---
నువ్వులు	85-0-0 103-0-0
ఇలాతిపలుకు చి॥	53-0-0 55-0-0
ఇలాతిపలుకు పె॥	70-0-0 75-0-0
ఆముదాలు	57-0-0 58-0-0
పత్తి గింజలు	38-0-0 39-0-0
నూనె 12 సే॥	14-12-0 —
కందిపప్పు పె॥	92-0-0 98-0-0
కందిపప్పు చి॥	85-0-0 88-0-0
మినపపప్పు	66-0-0 67-0-0
పెసరపప్పు	77-0-0 85-0-0
శిరశనగపప్పు	76-0-0 84-0-0
శనగపప్పు	79-0-0 80-0-0
లంకపప్పు	72-0-0 --
యిలాతికాయ	72-0-0 55-0-0

క్షయ వ్యాధినుంచి కోలుకున్నవారికి పునరావాసం

రాష్ట్ర ప్రభుత్వ పథకానికి కేంద్రం ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 20

క్షయవ్యాధి నుంచి కోలుకున్న వారికి పునరావాస సౌకర్యాలను కల్పించడంకోసం రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ఒక పథకాన్ని కేంద్రం ఆమోదించినదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

శ్రీ జి. ఎల్లమందా రెడ్డిగారి ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి పై విషయాన్ని వెల్లడించారు. 1959-60 సంవత్సరంలో పథకం ప్రారంభించబడగలదనీ, ఇందుకు నాలుగు లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడినదనీ, ఖర్చులో కొంత భాగాన్ని కేంద్ర ప్రభుత్వం భరించగలదనీ ముఖ్యమంత్రి వెల్లడించారు.

ఎగువ సభలో 4 బిల్లులు ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 20

భారత స్టాంప్ చట్టాన్ని తెలంగాణాకు వర్తింపజేయటానికి సంబంధించిన బిల్లును నేడు రాష్ట్ర ఎగువసభ ఆమోదించినది.

నయాపైసలలో స్టాంప్ డ్యూటీని నిర్ణయించి, వాటిని మొత్తం రాష్ట్రం అంతటికీ వర్తింపజేయటానికి కూడా ఈ బిల్లులో ఏర్పాట్లు జరిగినవి. రేట్లను నయా పైసలలోకి మార్చటం వల్ల స్టాంప్ డ్యూటీ ద్వారా ప్రభుత్వానికి లభించే ఆదాయం 5 లక్షలకు పైగా పెరగగలదని అంచనా వేస్తున్నారు.

ఈ బిల్లునేగాక, కౌన్సిల్ నేడు మరి రెండు బిల్లులను కూడా ఆమోదించినది. వీటిలో రాష్ట్ర శాసన సభ ఉభయ సభలకు ఎన్నుకొనబడిన వ్యక్తి ఏదో ఒక దానిలో తన స్థానాన్ని ఖాళీ చేయాలన్న బిల్లు మొదటిది. ఇక రెండవది ఏమిటంటే జంటనగరాలలో కోర్టుల పునర్ వ్యవస్థీకరణ దృష్ట్యా మునిసిపల్ కార్పొరేషన్ల చట్టంలో చేయవలసిన మార్పులకు సంబంధించినది.

కార్పొరేషన్లకు సంబంధించిన సవరణ బిల్లుపై చర్చ జరిగిన సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దూమ్ మొహియుద్దీన్ జంటనగరాలలోనికోర్టులన్నిటికీ కలిపి ఒక భవనం లేకపోవటం మూలంగా ప్రజలు చాలా అవస్థపడుతున్నారని అన్నారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ కాళోజీ నారాయణరావు గారు మాట్లాడుతూ, నగరానికి ఉర్దూ తెలియని జడ్జీలను, ఆంధ్రప్రాంతానికి తెలుగు తెలియని జడ్జీలనూ బదిలీచేయటంవల్ల ప్రజలకుచాలా ఇబ్బంది కలుగుతున్నదని అన్నారు.

చర్చకు సమాధానమిస్తూ, ఆంధ్ర, తెలంగాణా ప్రజలమధ్య భావైక్యతను సాధించటానికి న్యాయమూర్తులను బదిలీ చేయటం అవసరమని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు గారు అన్నారు.

ఆ తర్వాత బిల్లు ఆమోదించబడినది.

పై మూడు బిల్లులనుగాక, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ జె.వి. నరసింగరావుగారు ప్రతిపాదించిన మరొక బిల్లును కూడా సభవారు ఆమోదించారు. ఇది ఆంధ్ర అత్యవసర వస్తువుల కంట్రోలు చట్టాన్ని తెలంగాణాకు వర్తింపజేయటానికి ఉద్దేశించబడినది. ఇంతేగాక ఈ బిల్లు ద్వారా చట్టాన్ని మరి రెండు సంవత్సరాలు పొడిగిస్తున్నారు.

మూల చట్టం అత్యవసర వస్తువుల ఉత్పత్తి, సరఫరా, వ్యాపారం ఇత్యాది వాటిని కంట్రోలు చేయటానికి ప్రభుత్వానికి అధికారమిస్తున్నది. ఆస్తిని స్వాధీనం చేసుకొనటానికి కూడా ఆ చట్టం ద్వారా ప్రభుత్వానికి అధికారం ఉన్నది. ఇప్పుడు ప్రతిపాదించిన బిల్లులో అత్యావసర వస్తువుల జాబితాలో బొగ్గు, విద్యుచ్ఛక్తి చేర్చబడినవి.

బిల్లుపై మాట్లాడుతూ, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. లక్ష్మీనరసింహారెడ్డి గారు తెలంగాణాలో విద్యుచ్ఛక్తి రేట్లను తగ్గించాలని అన్నారు. తెలంగాణాలో విద్యుచ్ఛక్తి రేట్లు ఆంధ్ర ప్రాంతంలో వాటికంటె హెచ్చుగా ఉన్నవనీ, రాష్ట్రం అంతటికీ ఒకేరకమైన విద్యుచ్ఛక్తి రేట్లను అమలుపరచాలని ఆయన అన్నారు.

మంత్రి శ్రీ నరసింగరావుగారు సమాధానమిస్తూ, రాష్ట్రం అంతటా ఒకేరకమైన విద్యుచ్ఛక్తి ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అయితే, ప్రస్తుతం దీనికి సంబంధించి కోర్టులో ఒక కేసునడుస్తుండటం వల్ల ఈవిషయంలో చర్య తీసుకోలేక పోయామని అన్నారు.

ఆ తర్వాత బిల్లును సభవారు ఆమోదించారు.

అహమ్మదాబాద్, డిసెంబర్ 20

భూదాన నాయకుడు శ్రీ వినోబా భావేకు ఇక్కడ పౌరులు ఘన స్వాగతమిచ్చారు. అనేక మంది ప్రజలు, పుర ప్రముఖులు ఆయనను సందర్శించారు.

ఆహార ధరల తగ్గుదల

(1వ పేజీ తరువాయి)

ఆయన అన్నారు. వరదలు, అనావృష్టి, తెగుళ్లు మొదలైన ప్రమాదాలను వ్యవసాయ పరిశ్రమ ఎదుర్కొంటున్నది. ఉత్పత్తి ఆధారంగా ఇతరవస్తువుల ధరలను నిర్ణయించటం సులభమే. ఆహార ధాన్యాల విషయం మాత్రం వేరు. ఉత్పత్తి ఖర్చును నిర్ణయించటానికి తగు ఆధారాలు లేవు. అంతేగాక ఉత్పత్తి ఖర్చులు అన్నిచోట్ల ఒకేరకంగా ఉండవు. చర్చ సందర్భంగా సభ్యులు చేసిన వివిధ సూచనలను ప్రభుత్వం పరిశీలించటానికి సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు.

అంతకు ముందు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జి. ఎల్లమందా రెడ్డి చర్చను ప్రారంభించారు. ధరలు తగ్గు ముఖం పట్టిన వనటంలో నిజం లేదని ఆయన అన్నారు. ఆహార ధాన్యాలటోకు వ్యాపారాన్ని నిర్వహించాలన్న జాతీయాభివృద్ధి మండలి నిర్ణయానికి ఆయన హర్షం ప్రకటించారు. కొనుగోలు దారుకు సరసమైన ధరకు ధాన్యం లభించేట్టు, చిన్న తరగతి ఉత్పత్తి దారుకు శ్రమకు తగిన ప్రతిఫలం ముట్టేటట్టు ప్రభుత్వం చర్యలను గైకొనాలని ఆయన సూచించారు.

అఖిల పక్ష ఆహార సంఘాన్ని నియమించాలని శ్రీ యల్లమందా రెడ్డి సూచించారు.

ఆంధ్రప్రదేశ్ మిగులు రాష్ట్రమే అయినప్పటికీ, కొన్ని ప్రాంతాలలో కొరత కలదనీ, ధాన్యం వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించాలనీ, అఖిలపక్ష ఆహార సంఘాన్ని నియమించాలనీ శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (కాంగ్రెస్) అన్నారు.

పంటకాలంలో ప్రభుత్వం ధాన్యం సేకరించాలని శ్రీ లక్ష్మణదాస్ (కాంగ్రెస్) సూచించారు.

కొనుగోలు దార్లకు, ఉత్పత్తిదార్లకు లాభదాయకంగా ఉండటానికి, ధాన్యం వ్యాపారంలో మధ్యస్థుల ప్రమేయం తొలగాలని శ్రీ ఎమ్. సత్యనారాయణరాజు (సోషలిస్టు) అన్నారు.

కొనుగోలు దారుకు, ఉత్పత్తి దారుకు లాభదాయకమైన ధరలను నిర్ణయించటానికి ప్రభుత్వం వ్యవసాయ నిపుణులతో ఒక సంఘాన్ని నియమించాలని శ్రీ జి. నరసింహారెడ్డి (నేషనలిస్టు) సూచించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ సూచించినట్టు సర్వపక్ష ఆహార సంఘాన్ని నియమించటానికి ప్రభుత్వం ఇష్టపడటంలేదని స్వతంత్ర పక్షం నాయకుడు శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్యగారు నిశితంగా విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన ధరలకు, మార్కెట్‌లో ఉన్న ధరలకు సంబంధం లేకుండా ఉన్నదని ఆయన అన్నారు.

రాష్ట్రంలోవ్యవసాయోత్పత్తినిపెంచటానికి ఎంతో అవకాశ మున్నప్పటికీ ప్రభుత్వం అధికోత్పత్తిని సాధించలేక పోతున్నదని ఆయన విమర్శించారు.

శ్రీయుతులు నాగినేని వెంకయ్య (కాంగ్రెస్) దొడ్డా నరసయ్య (కమ్యూనిస్టు), కట్లూరి సుబ్బారావు (కాంగ్రెస్), ఎ. చిదంబరరెడ్డి, జి. నాగేశ్వరరావు (కమ్యూనిస్టులు), కోదండ రామయ్య (కాంగ్రెస్), రత్న సభాపతి (సోషలిస్టు), పి. ఎస్. అప్పారావు (నేషనలిస్టు), కె. అప్పారావు (కాంగ్రెస్) గార్లు కూడా చర్చలో పాల్గొన్నారు.

నాసర్‌తో మీనన్ రెండవ సమావేశం

కైరో, డిసెంబర్ 20

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు కల్నల్ నాసర్‌ను మరొకసారి కలుసుకొని ఆయనతో చర్చలు జరిపే నిమిత్తం భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ తన ప్రయాణాన్ని సాయంత్రం వరకు వాయిదా వేసుకున్నారు.

నిన్న ఇక్కడకు లండన్ నుంచి వచ్చిన వెంటనే శ్రీ మీనన్ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షునితో 5 గంటలసేపు చర్చలు జరిపారు.

ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

(1వ పేజీ తరువాయి)

కొన్న ప్రభుత్వ విధానాలను దృష్టిలో పెట్టుకొని కొందరు స్వార్థపరులు "ప్రజాస్వామ్యం మంట కలుస్తున్న" దని నినాదాలు చేస్తున్నారని శ్రీ నెహ్రూ ప్రజలను హెచ్చరించారు.

ప్రజాస్వామ్యం అంటే ప్రైవేట్ రంగానికి సంపూర్ణ స్వేచ్ఛనివ్వటం కాదని, ధనవంతులు మరింత ధనవంతులు కావటానికీ, పేదలు మరింత పేదలు కావటానికీ అవకాశమివ్వటం కాదనీ శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"స్వార్థపరులైన ప్రజాస్వామ్య పరిరక్షకులుఅవకాశం చిక్కినప్పుడల్లాపబ్లిక్ రంగంపై దుమారం లేవదీయటానికి ప్రయత్నాలను సాగిస్తున్నారు- పబ్లిక్ రంగంపై కూడా విమర్శలు వాంఛనీయమే.అయితే పెద్ద సంస్థలలో కొన్ని చిక్కులు అనివార్యమని విమర్శకులు గ్రహించాలి. కొందరు అవినీతిగా ప్రవర్తించేవారు ఎక్కడైనా ఉంటారు. పరమరహస్యంగా జరిగే ప్రైవేట్ సంస్థల వ్యవహారాలలో కూడా అప్పుడప్పుడు భూకంపాలు సంభవించి రహస్యమనే తెర తొలగి పోవటం జరుగుతుంటుంది.

"మూడవ ప్రణాళికపై ఇటీవల ప్రకటించబడిన ఎ. ఐ. సి. సి. ఉపసంఘం నివేదిక సారాంశాన్ని కూడా విమర్శించడం జరుగుతున్నది. కాంగ్రెస్ సంస్థ మూడవ ప్రణాళికపై ఒక సంఘాన్ని ఎందుకు నియమించినదో ఈ ప్రజాస్వామ్య పరిరక్షకులకు తెలియదు మన దేశంలో కొందరు ఏ ప్రపంచంలో జీవిస్తుంటారో తెలియటం లేదు. వీరింకా 19వ శతాబ్దం నుంచి బైట పడలేదు. 20వ శతాబ్ది ప్రగతి ఆలోచనలు వీరికి బోధపడటం లేదు.

"రెండవ ప్రణాళికలో భారీ పరిశ్రమలకు ప్రాముఖ్యం ఇవ్వబడటం పై ఇది క్రిటిక్లిస్ ఆదేశానుసారం జరుగుతున్నదా అని కొందరు విమర్శించారు.

"భారత దేశంలో కూడా ఇటువంటి విమర్శకులే ఉద్భవిస్తున్నారు."

దేశ వ్యవసాయ సంపదను పెంపొందించటంతో పాటు విస్తృత పారిశ్రామికాభివృద్ధి ద్వారా పేదరికాన్ని నిర్మూలించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలని శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించారు.

అసెంబ్లీలో స్పీకర్ రూలింగ్

(1 వ పేజీ తరువాయి)

జనమేనని స్పీకర్ నేడు తన రూలింగ్‌లో పేర్కొన్నారు.

ఈ నిబంధనల దృష్ట్యా సభ్యులు పెక్కు కేంద్ర ప్రభుత్వ విషయాలపై ప్రశ్నలు వేయటం, కేంద్ర మంత్రిత్వ శాఖల నుంచి రాష్ట్ర ప్రభుత్వం సమాచారం సేకరించడం జరుగుతున్నదనీ, అయితే కేంద్రం అందజేసిన సమాచారానికి మించి ఇంకా వివరాలకోసం సభ్యులు మంత్రులను ఒత్తిడి చేయరాదనీ స్పీకర్ అన్నారు.

కేంద్ర మంత్రిత్వశాఖలనుంచిరాష్ట్ర మంత్రులు సమాచారం తెప్పించటం వెనుకటినుంచి జరుగుతూనే ఉన్నదనీ, అందువల్ల ప్రశ్నలను నిషేధించే ప్రశక్తి లేదనీ, ప్రస్తుత ప్రశ్నకు సంబంధించిన విషయంపై కూడా కేంద్ర మంత్రిత్వ శాఖ సమాచారాన్ని అందజేయాలనీ స్పీకర్ అన్నారు. ప్రశ్న వేయబడిన పద్ధతికూడా సక్రమమేననీ, కేంద్ర మంత్రిత్వశాఖకు మళ్ళీ వ్రాసి సమాధానం తెప్పించాలనీ ఆయన అన్నారు కేంద్ర మంత్రిత్వశాఖ కార్యాలయం పరిస్థితిని సరిగా అర్థంచేసుకోలేదని స్పీకర్ వ్యాఖ్యానించారు.

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 20

మలయా, ఇండోనీషియా దేశాల పర్యటన ముగించుకొని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడు మధ్యాహ్నం న్యూఢిల్లీ చేరుకొన్నారు.

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ప్రధాని శ్రీ నెహ్రూ, ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, డాక్టర్ రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులు, రాష్ట్రపతి భవన్ సిబ్బంది రాష్ట్రపతికి ఘన స్వాగతమిచ్చారు.

భారత వైమానిక దళానికి చెందిన ఎనిమిది వాంపైర్ జెట్ విమానాలు రాష్ట్రపతి విమానాన్ని విమానాశ్రయానికి తోడ్కొని వచ్చాయి.

రాష్ట్రపతి విమానంనుంచి దిగుతుండగా, ఆయన రాకనుతెలియచేయటానికిగానుశిరుతుపాకులుప్రేల్చబడి,వందనం సమర్పించ బడినది.

Printed and Published by Srimati Sita Yudhvir at 'Vir Milap Press' Mukarramjahi Road, Hyderabad, Editor: K.S. Subrahmanyam.

బ్రిటన్‌లో వ్యభిచార నిర్మూలన

లండన్, డిసెంబర్ 19

వ్యభిచార నిర్మూలనకు సంబంధించి బ్రిటన్ త్వరలో ఒక కొత్త చట్టాన్ని రూపొందించ నున్నది. ఇందుకు సంబంధించిన బిల్లును ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టినది. వ్యభిచారం కోసం విచ్చలవిడిగా విహరించే స్త్రీ పురుషులపై వెనుకటికంటే అధికంగా జరిమానాలు, అవసరమైతే జైలు శిక్షలు విధించటానికి ప్రభుత్వం నిశ్చయించినది. మొదటిసారి పట్టుబడినపుడు పదిపౌండ్ల జరిమానా, రెండవసారి పట్టుబడినపుడు 20 పౌండ్ల జరిమానా, మూడవసారి పట్టు బడినపుడు మూడు నెలల జైలు శిక్ష విధించాలని బిల్లులో పేర్కొన బడినది.

18వ సంయుక్త వారం!

సంసారంలో పంచకల ప్రభావం ఏ విధంగా పనిచేస్తుందో నిరూపించే చిత్రం

అనుపమ్ వారి

తలాఖ్

ప్యాలెస్ హైదరాబాద్ అజంతా సికిందరాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(Trupix) — ప్రకాష్ పిక్చర్స్ రిలీజ్ —

6వ దిగ్విజయ సంయుక్త వారం!

అమియ చిత్ర వారి

* డిటెక్టివ్ *

ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, డెయిసీ ఇరానీ, ధూమల్, జానీవాకర్

దర్శకత్వం: శక్తిసామంత్ సంగీతం: ముకుల్ రాయ్

రాయల్ హైదరాబాద్ రిబ్బీ హైదరాబాద్ మనోహర్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(TRUPIX) — శ్రీరామ్ పిక్చర్స్ రిలీజ్ —

విజయవంతమైన 14 వ సంయుక్త వారం!

ప్రతి కుటుంబానికి చక్కని వినోదాన్ని ప్రసాదించే అద్భుత సాంఘిక చిత్రం...

సంగీతా వారి

ఇంటి గుట్టు

సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, రాజసులోచన, పుష్పవల్లి, ఆర్. నాగేశ్వరరావు, గుమ్మడి, సూర్యకాంతం, మహాంకాళి

ఆటల సమయాలు: 2-45, 6-00, 9-30

రీగల్ హైదరాబాద్ శ్రీసాయి బోలారం సుందర్ ఖమ్మం నాగేశ్వర్ కొత్తగూడెం

మార్కండేయ - వరంగల్ రాధాకృష్ణ - మహబూబ్‌నగర్

(TRUPIX) — చమియా రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

నవసమాజ నిర్మాణంలో నవయువతీ యువకులను ముద్దుగా పెంచరించు ముచ్చటైన చిత్రం

జయంతి పిక్చర్స్ వారి

పెళ్లినాటి ప్రమాణాలు

నాగేశ్వరరావు, జమున, ఎస్.వి.రంగారావు, రాజసులోచన, ఆర్.నాగేశ్వరరావు, రమణారెడ్డి

దర్శకత్వం: కె. వి. రెడ్డి B. Sc. (Hons)

దీపక్ మహల్ హైదరాబాద్ ప్యారడైజ్ సికిందరాబాద్ రాజరాజేశ్వరి వరంగల్

ఆటల సమయాలు: 2-15; 6-00, 9-30

"విజిల్ ఆన్ సీస్"అనే తెలుగు రీలు ప్రత్యేకంగా చూపబడుతున్నది

(Cima) — సపయుగ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

పుర జనులకోరికపై తిరిగి ప్రదర్శింపబడుతున్నది

మహీ ప్రొడక్షన్స్ వారి

శ్రీ గౌరీమహత్యం

(కుచల కుమారి డాన్సులు రంగులలో)

ఎన్. టి. రామారావు, శ్రీరంజని, రేలంగి, ముక్కామల, సి. ఎస్. ఆర్, సూర్యకాంతం, హేమలత, కుచలకుమారి

రాజేశ్వర్ - సికిందరాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-30, 9-30

(Cima)

25-12-58న 3-30 గం॥కు గొప్పవిడుదల

"జనమ్ జనమ్ కెఫేరే" వంటి ఉత్తమ పౌరాణిక చిత్రమును సమర్పించిన దర్శక, నిర్మాత, రచయిత మనూదేశాయి సమర్పించు మరొక చిత్రం

ఎమ్. జి. ఎ. ప్రొడక్షన్స్ వారి

పతి పరమేశ్వర్

తారాగణం: నిరూపరాయ్, మన్హర్ దేశాయ్, సబితాఛటర్జీ, మహేష్

: సంగీతం : అవినాష్ వ్యాస్

: పాటలు : భరత్‌వ్యాస్

*

అశోక్ హైదరాబాద్

(TRUPIX) —జగత్ పిక్చర్స్ రిలీజ్—

శుక్రవారం 26-12-58 నబహ్మాండమైన విడుదల!

విజ్ఞాన వినోదాలను ప్రసాదించు విధంగా నిర్మించబడిన ఉత్తమ పౌరాణిక చిత్రం.....

ఫాస్కర్ ప్రొడక్షన్స్ వారి

పార్వతీ కల్యాణం



నటీనటులు: కృష్ణకుమారి, బాలయ్య, గుమ్మడి, రాగిణి, నాగయ్య, సంధ్య, రమణారెడ్డి

దర్శకత్వం: భాస్కరరావు సంగీతం: ఘంటసాల కెమెరా: కమల్ ఘోష్

సాగర్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్ మార్కండేయ వరంగల్

(TRUPIX) — చమియా రిలీజ్ —